# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి-4 సంచిక: 04 పేజీలు - 8 వెల-రూ 5:00

శనివారం 20, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## 2వేల నోట్ల రద్దు

- 2వేల నోట్లను రద్దు చేసిన కేంద్రం - సెప్టెంబర్ వరకే చెల్లుబాటుకు ఛాన్స్
- నోట్లు ఉంటే బ్యాంకుల్లో మార్చుకోవాలి: ఆదేశాలు ఇచ్చిన ఆర్‌బిఐ



ముంబై,మే19(ప్రజా మంటలు) : రద్దుల పద్దులో రెండువేల నోటు కూడా చేరబోతోంది. నోట్ల రద్దు తరవాత కొత్తగా వచ్చిన రెండువేల నోటు కూడా అదృశ్యం కాబోతున్నది. ఈ మేరకు దేశంలో మోదీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. 2 వేల రూపాయల నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించ ుకుంటూ నిర్ణయం తీసుకుంది. కొత్తగా 2 వేల నోట్ల ముద్రణ ఉండదని.. మార్కెట్‌లో చలామణిలో ఉన్న నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవాలంటూ శుక్రవారం ఆర్బీఐ ప్రకటించింది. ప్రజలు ఒకసారి గరిష్టంగా రూ. 20 వేల వరకు మాత్రమే రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేసుకోవచ్చని పేర్కొంది. మే 23 నుంచి ఆర్‌బీఐ రీజనల్ ఆఫీసుల్లో 2 వేల నోట్లను మార్చుకోవచ్చని ఆర్బీఐ పేర్కొంది. రూ. 2 వేల నోట్లను సర్క్యులేషన్‌లో ఉంచొద్దని బ్యాంక్‌లకు ఆదేశించింది. దేశంలో వున్న 19 ఆర్బీఐ

మిగతా... 2లో

# ఇంకెన్నాళ్లీ నీటి గోస

- దేశ రైతాంగం బాగుపడే వరకు పోరాటం
- తెలంగాణ మోడల్ దేశమంతా విస్తరించాలి
- ఇననాళ్లూ పాలించిన కాంగ్రెస్ చేసిందేమిటి
- మహారాష్ట్రలో ఇంకెన్నాళ్లీ మంచినీటి గోస
- తెలంగాణలో ఇంటింటికీ మంచినీటి సరఫర
- కర్నాటకలో గెలవగానే ఏదేదో మాట్లాడుతున్నారు
- నాందేడ్‌లో బిఆర్‌ఎస్ శిక్షణా శిబిరంలో సిఎం కెసిఆర్



నాందేడ్,మే19(ప్రజా మంటలు) : దేశంలో రైతాంగం బాగుపడే వరకు బీఆర్‌ఎస్ పార్టీ పోరాటం ఆగదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. అబ్ కీ బార్ కిసాన సర్కార్ తమ నినాదమన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ శిక్షణ శిబిరాన్ని సీఎం కేసీఆర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా దేశంలో సమస్యలు పరిష్కారం కాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నదేశాలైన సింగపూర్, మలేషియా గొప్పగా అభివృద్ధి చెందాయని మెచ్చుకున్నారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఒక ప్రత్యేక అనుబంధం ఉందని సీఎం కేసీఆర్ చెప్పారు. రెండు రాష్ట్రాలు వేల కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే అనేక సమస్యలను పరిస్కరించుకున్నామని, కృష్ణా, గోదావరి నదులు పుట్టిన మహారాష్ట్రలో నీటి కొరత ఎందుకని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఇంటింటికి పుష్కలంగా తాగునీరు అందిస్తున్నామని, మహారాష్ట్రలో పలుచోట్ల వారానికి ఒకసారి మాత్రమే తాగునీరు వచ్చే దుస్థితి ఉందని సీఎం గుర్తుచేశారు. కరువుతో అల్లాడిన తెలంగాణ నేడు దేశంలో అత్యధిక ధాన్యం పండిస్తున్నదని, రైతుబంధు సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. దశాబ్దాల కాలం పాటు పాలించిన కాంగ్రెస్ దేశానికి ఏమి చేసిందని ప్రశ్నించారు. చిన్న దేశాలైన సింగపూర్, మలేషియా అభివృద్ధి చెందాయన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. మహారాష్ట్రలో

మిగతా... 2లో

### నాందేడ్‌లో బిఆర్‌ఎస్ శిక్షణా శిబిరం

ప్రత్యేక విమానంలో బయలుదేరిన కెసిఆర్

హైదరాబాద్,మే19(ప్రజా మంటలు) : బీఆర్‌ఎస్ అధినే, ముఖ్యమంత్రి కేసీఆర్ నాందేడ్ బయలుదేరారు. తెలంగాణ వెలుపల మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ తొలిసారిగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నది. రెండురోజులపాటు జరుగున్న ఈ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. హైదరాబాద్ ప్రగతిభవన్ నుంచి బెంగంపేటకు చేరుకున్న ముఖ్యమంత్రి..

మిగతా... 2లో



## సవాళ్లను ఉమ్మడిగా పరిష్కరించుకోవాలి

- జపాన్ జి-7 సదస్సుకు బయలుదేరిన ప్రధాని
- పర్యటనపై ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే19(ప్రజా మంటలు): ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను ఉమ్మడిగా పరిష్కరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ విషయాన్ని తాను జపాన్‌లో జరిగే జీ7 దేశాల అధినేతలు, ఇతర భాగస్వాములకు చెబుతానన్నారు. మూడు దేశాల పర్యటనకు ఆయన శుక్రవారం బయల్దేరారు.

మోదీ జపాన్, పపువా న్యూగినియా, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటిస్తారు. ఆయన శుక్రవారం బయల్దేరే ముందు ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో, మోదీ జీ7 సదస్సుకు హాజరవుతారని తెలిపింది. జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపింది. ఈ సదస్సు జపాన్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపింది. మోదీ, కిషిడ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని పేర్కొంది. కిషిడ మన దేశంలో మార్చిలో పర్యటించిన విషయాన్ని గుర్తు చేసింది. జీ20 సదస్సుకు ఈ సంవత్సరం మన దేశం అధ్యక్షత వహిస్తోందని, అందువల్ల జీ7 సదస్సులో తాను పాల్గొనడం చాలా ముఖ్యమైనదని మోదీ ఆ ప్రకటనలో తెలిపారు. జీ7 దేశాల అధినేతలతోనూ, ఈ సదస్సులో పాల్గొనే ఇతర దేశాల అధినేతలతోనూ తాను తన అభిప్రాయాలను పంచుకుంటానని తెలిపారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని పరిష్కరించడానికి సమష్టిగా కృషి చేయవలసిన అవసరం గురించి తన అభిప్రాయాలను వారికి తెలియజేస్తానన్నారు. జపాన్‌లోని హిరోషిమాలో మే 19 నుంచి 21 వరకు జరిగే జీ7 సదస్సుకు హాజరయ్యే కొందరు నేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. మూడు ఔట్‌రీచ్ సెషన్స్ జరుగుతాయి. ఆహారం, ఆరోగ్యం, అభివృద్ధి, స్త్రీ-పురుష సమానత్వంపై ఒక సెషన్ జరుగుతుంది. వాతావరణం, ఇంధనం, పర్యావరణంపై మరొక సెషన్ జరుగుతుంది. మూడో సెషన్ శాంతియుత, సుస్థిర, సౌభాగ్యవంతమైన ప్రపంచం గురించి జరుగుతుంది. జపాన్

మిగతా... 2లో

## ప్రజల భాగస్వామ్యంతో దశాబ్ది ఉత్సవాలు

- తెలంగాణ అభివృద్ధిని చాటేలా కార్యక్రమాలు
- ఈ మేరకు కార్యాచరణతో ముందుకు సాగాలి
- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,మే19(ప్రజా మంటలు) : తెలంగాణలో గత 9 సంవత్స రాలలో ప్రభుత్వ శాఖలు సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, నిర్దేశించిన రోజున ఉత్సవాలు నిర్వహించేందుకు తగు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆర్థికమంత్రి హరీష్ రావుఅధికారులను ఆదేశించారు. గత తొమ్మిదేళ్లలో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టి ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా వీటిని ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాజధాని హైదరాబాద్‌లో జూన్ 2వ తేదీన నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, జిల్లా కేంద్రాలలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొంటారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జూన్ 2వ

మిగతా... 2లో

## మార్పులు, చేర్పులు సహజం

- కొత్త బాధ్యతలను స్వీకరించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ,మే19(ప్రజా మంటలు) : కేంద్రమంత్రివర్గంలో మార్పులు, శాఖల బదిలీలు సర్వసాధారణమని, ప్రధాని తన టీమ్‌ను నడపడానికి తీసుకునే చర్యలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. తన శాఖను మార్చడంలో మోదీ దార్శనికత కనిపిస్తోందని, ఈ మార్పు ద్వారా తనకు మరింత బాధ్యతను అప్పగించారని చెప్పారు. ఎర్త్ సైన్సెస్ మంత్రిగా కిరణ్ రిజిజు శుక్రవారం బాధ్యతలను స్వీకరిం చారు. తనను న్యాయ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించి, ఎర్త్ సైన్సెస్ శాఖను అప్పగించడంపట్ల సానుకూలంగా స్పందించారు. మంత్రివర్గంలో మార్పులు సాధారణ విషయమేనని చెప్పారు. ఈ మార్పు రొటీన్ ప్రాసెస్ అని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికత అని చెప్పారు. ఎవరో ఒకరు బాధ్యతను స్వీకరించాలని చెప్పారు. ఎక్కడా తప్పు జరగకూడదన్నారు.

మిగతా... 2లో

## తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ప్రణాళికలు

- వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ
- ఈ యేడాది వార్షిక రుణ లక్ష్యం రూ. 2,42,775 కోట్లు
- గతేడాదికన్నా 13.42 శాతం అధికంగా రుణ ప్రణాళిక
- స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో మంత్రి హరీష్ రావు




హైదరాబాద్,మే19(ప్రజా మంటలు) : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికల వల్ల దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగిందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ లక్ష్యం రూ. 2,42,775 కోట్లుగా నిర్ధారించడం, గత సంవత్సరం లక్ష్యం రూ.2.14 లక్షల కోట్లు కాగా ఈ ఏడాది 13.42 శాతం ఎక్కువగా ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రుణ లక్ష్యంలో ప్రాధాన్యతా రంగం వాటా రూ. 1,85,326.68 కోట్లు కాగా ఇందులో అత్యధికంగా 60.85 శాతం అంటే రూ.1,12,762.59 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించడం మంచి విషయం అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ లక్ష్యం రూ. 2,42,775 కోట్లుగా నిర్ధారించడం, గత సంవత్సరం లక్ష్యం రూ.2.14 లక్షల కోట్లు కాగా ఈ ఏడాది 13.42 శాతం ఎక్కువగా ఉండటం పట్ల హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రుణ లక్ష్యంలో ప్రాధాన్యతా రంగం వాటా రూ. 1,85,326.68 కోట్లు కాగా ఇందులో అత్యధికంగా 60.85 శాతం అంటే రూ.1,12,762.59 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించడం మంచి విషయం అన్నారు. ఆర్థిక మంత్రి హరీష్ రావు అధ్యక్షతన శుక్రవారం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ 37వ సమీక్ష సమావేశం టీ హబ్‌లో జరిగింది. ఈ సమీక్షలో వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్‌ఎల్‌బీసీ కన్వీనర్ డేబశిష్ మిత్రా, అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్ హనుమంత్ కే, నాబార్డ్ సీజీఎం చింతల సుశీల, ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ నిఖిల, డీఎఫ్‌ఎస్ అదనపు కమిషనర్ తంగిరాల, అన్ని బ్యాంకుల

మిగతా... 2లో

### ప్రజానాడి




## అభం శుభం తెలియని బాలుడు కుక్కల దాడికి బలి

- ఎనిమిదేళ్ల బాలుడిని చంపేసిన వీధి కుక్కలు
- షాపుకు వెళ్లి వస్తుండగా దాడి చేసిన కుక్కలు
- చేతులు, కాళ్లు, మర్మాంగాలపై తీవ్రగాయాల కారణంగా మృతి
- కుక్కల స్వైర విహారాన్ని అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం
- అధికారులు, నాయకులపై వెల్లువెత్తుతున్న నిరసన

హనుమకొండ మే 19 (ప్రజామంటలు): జిల్లా లోని కాజీపేట పట్టణ కేంద్రంలో వీధి కుక్కలు చోటు(8) అనే బాలుడిని కొరికి చంపేసిన దారుణ సంఘటన కాజీపేట రైల్వే కాలనీలో శుక్రవారం ఉదయం 7:00 గంటల ప్రాంతంలో వెలుగు చూసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన కుటుంబాలు రైల్వే కాలనీలో చెట్ల కిందనే ఆవాసం

మిగతా... 2లో



## కులం పేరుతో కుంపట్లు మతం పేరుతో మంటలు

- బిజెపికి తెలంగాణలో చోటు లేదన్న కూనంనేని

భద్రాద్రికొత్తగూడెం,మే19(ప్రజా మంటలు): కులం పేరుతో కుంపట్లు, మతం పేరుతో మంటలు రాజేస్తున్న బీజేపీకి తెలంగాణలో చోటు లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సంసిద్ధులై ఉన్నారని జోస్యం చెప్పారు. సీఎం కేసీఆర్ బీజేపీపై చేస్తున్న యుద్ధానికి



తామంత సహకారం అందిస్తామని అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా మారి దేశ సంపదనంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృత మయ్యేలా నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అధోగతిపాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజలను

మిగతా... 2లో



## సిబిఐ విచారణకు మరోమారు డుమ్మా

రాలేనంటూ పులివెందులకు అవినాశ్

అమ్మకు ఆరోగ్యం బాగో లేదంటూ సమాచారం

హైదరాబాద్,మే19(ప్రజా మంటలు): సీబీఐ విచారణకు హాజరుకాకుండా కడప వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి పులివెందుకు బయలుదేరి వెళ్లారు. తమ తల్లి అనారోగ్యంగా ఉందని, సీబీఐకి లేఖ రాసి పులివెందులకు వెళ్లారు. ఉదయం సీబీఐ కార్యాలయం నుంచి హడావిడిగా రెండు ఇన్నోవా కార్లు బయల్దేరి వెళ్లాయి. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకు అవినాష్ రెడ్డి హాజరుకావాల్సి ఉంది. కానీ.. తమ తల్లి అనారోగ్యంగా ఉందని చెప్పి పులివెందులకు వెళ్లారు. ప్రస్తుతం అవినాష్ రెడ్డి తల్లి చికిత్స పొందుతున్న పులివెందులలోని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్తున్నారు. వివేకా హత్య కేసులో ఇప్పటికి ఆరుసార్లు అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు.

మిగతా... 2లో

## దశాబ్దకాలం అభివృద్ధి ఎన్నికల స్టంట్

- తెలంగాణతో లాభపడ్డది కెసిఆర్ కుటుంబమే
- వంద సంవత్సరాలు వెనక్కి పోయిన రాష్ట్రం
- మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మే19(ప్రజా మంటలు): దశాబ్ది కాలంలో శతాబ్ది అభివృద్ధి అనేది ఎన్నికల స్టంట్ అని,



కేసీఆర్ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కాదు కదా, రాష్ట్రం వంద సంవత్సరాల వెనక్కి వెళ్ళిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుతో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడ్డదని అన్నారు.

మిగతా... 2లో

## కులం పేరుతో కుంపట్లు
# మతం పేరుతో మంటలు

**మొదటిపేజీ తరువాయి..**
రక్షించుకునేందుకు భావ సారూప్యత కలిగిన పార్టీలన్నీ ఏకమవ్వా లని పిలుపు నిచ్చారు. ప్రశ్నించేవారందరిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం నరేంద్ర మోదీకి పరిపాటిగా మారిందని విమర్శించారు. కర్ణాటకలో 40శాతం మంది బీజేపీ నాయకులు అవినీతిలో కూరుకుపోవడంతో ఆ పార్టీని ప్రజలు ఓడించారని, ఇది మార్పునకు సంకేతమన్నారు. రాముని పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గుగనులను ప్రైవేట్‌పరం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్ట కుండా రాష్ట్రాలన్నింటినీ ఇబ్బందులు పెడుతూ పరి పాలన సాగించకుండా మోకాలడ్డుతోందన్నారు. విభజన చట్టంలోని హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చ లేదని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 4న ప్రకాశం స్టేడియంలో నిర్వహించే 'ప్రజా గర్జన' ముగింపు సభకు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, నాయకులు బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, ముత్యాల విశ్వ నాథం, వై.శ్రీనివాసరెడ్డి, నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లను ఉమ్మడిగా
# పరిష్కరించుకోవాలి

**మొదటిపేజీ తరువాయి..**
ఆహ్వానించిన ఎనిమిది దేశాల్లో భారత్ ఒకటి. ఈ సెషన్స్‌లో మోదీ మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. మోదీ జపాన్ నుంచి పపువా న్యూగినియా వెళ్తారు. పోర్ట్ మోర్స్‌బైలో ఇండియా–పసిఫిక్ దీవుల సహకార వేదిక మూడో సదస్సుకు పపువా న్యూగినియా ప్రధాన మంత్రి జేమ్స్ మరపేతో కలిసి సహ ఆతిథ్యం ఇస్తారు. భారత దేశ ప్రధాన మంత్రి పపువా న్యూగినియాలో పర్యటించడం ఇదే తొలిసారి. పసిఫిక్ దీవుల దేశాలు 14 ఉన్నాయని, ఈ అన్ని దేశాలు ఈ ముఖ్యమైన సదస్సుకు హాజరయ్యేందుకు అంగీకరిం చడం సంతోషమని మోదీ తెలిపారు. 2014లో ఫిజీలో తాను పర్యటించినపుడు ఎఫ్‌ఐపీఐసీని ప్రారంభిం చినట్లు తెలిపారు. మనల్ని కలిపే అంశాలపై ఈ దేశాల నేతలతో మాట్లాడటానికి తాను ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, శిక్షణ, ఆరోగ్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ద్వైపాక్షిక చర్చల కోసం మోదీని ఆహ్వానించారు. మోదీ పపువా న్యూ గినియా నుంచి ఆస్ట్రేలియా వెళ్తారు. భారత్– ఆస్ట్రేలియా వార్షిక సమావేశం న్యూఢిల్లీలో మార్చిలో జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును పరిశీలించేందుకు ప్రస్తుత మోదీ పర్యటన ఉపయోగపడుతుంది.






# ఇంకెన్నాళ్లీ నీటి గోస

**మొదటిపేజీ తరువాయి..**
వారానికోసారి తాగు నీరు వస్తుందంటూ.. పుష్కలంగా నీరు ఉన్నా వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. దేశం మొత్తం మార్పు తీసుకురావాడానికే బీఆర్ఎస్ ఆవిర్భవించిందని కేసీఆర్ అన్నారు. స్వాతంత్యం వచ్చి 75 ఏళ్లు దాటినా సమస్యలు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అనేక పరిష్కరించామన్న కేసీఆర్.. తెలంగాణలో సాధ్యమైనప్పుడు దేశంలో ఎందుకు సాధ్యం కావడం లేదన్నారు. మహారాష్ట్రలో త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ కమిటిలు ఏర్పాటు చేస్తామన్నారు. కర్నాటక ఫలితాలు వచ్చిన తరువాత ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడు తున్నారని అన్నారు. దేశంలో మార్పు తీసుకురావడానికి మహారాష్ట్ర నాంది కావాలని స్పష్టంచేశారు. దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు.

తెలంగాణలో సాధ్యమైన అభివృద్ధి ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కావడం లేదని ప్రశ్నించారు. దేశంలో రైతులు ఎప్పుడూ పోరాటం చేయా ల్సిన దుస్థితి ఎందుకని నిలదీశారు. దేశమంతటా ఒక మార్పు తేవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. దేశ రైతాంగం బాగుపడే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని చెప్పారు. దేశంలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా వాడు కోలేక వృథా చేస్తున్నామని సీఎం తెలిపారు. దేశంలో ఏటా 1.40 లక్షల టీఎంసీల వర్షం పడుతుంటే మనం కేవలం 20 వేల టీఎంసీల నీటిని మాత్రమే వాడుకోగలుగుతున్నామని అన్నారు. ఇదీ దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన వారి పనితీరు అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. రైతులు ఎల్లకాలం పోరాటాలు చేస్తూ బలికావాల్సిందేనా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద దేశంలో నాలుగైదు భారీ ప్రాజెక్టులు ఎందుకు కట్టకూడదని ప్రశ్నలేవనెత్తారు.

ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా తెలంగాణ మాడల్ కావాలని కోరుకుంటు న్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, విద్వేష రాజకీ యాలు చేసిన బీజేపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని చెప్పారు. కర్ణాటక ఫలితాల తర్వాత కొందరు ఏదేదో మాట్లా డుతున్నారని, వారి కలలు కల్లలే అవుతాయని అన్నారు. శిక్షణ శిబిరం ద్వారా పలువురు ఇతర పార్టీల ముఖ్యనేతలు, ప్రజా ప్రతి నిధులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కడదాకా నిలబడి పోరాడే సత్తా ఉన్నవాళ్లు మాత్రమే బీఆర్ఎస్ పార్టీలో చేరాలన్నారు. పార్టీలో చేరేవాళ్లకు ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడే తెగువ ఉండాలని, నిత్యం ప్రజలతో మమేకమై వారిని చైతన్యపర్చాలని సూచించారు. ఒకసారి అడుగు ముందుకు వేస్తే వెనుకడుగు వేసేది లేదని చెప్పారు. మన లక్ష్యం గొప్పదని, త్వరలోనే పార్టీ కమిటీలు నియమించుకుందామని అన్నారు. అదేవిధంగా శిబిరంలో జరిగే శిక్షణ తరగతుల సమాచారాన్ని డిజిటల్ రూపంలో అందిస్తామని, అందరూ వాటిని సమగ్రంగా తెలుసుకోవాలని సీఎం కోరారు.

## నాందేడ్‌లో బిఆర్ఎస్ శిక్షణా శిబిరం

**మొదటిపేజీ తరువాయి..**
ప్రత్యేక విమానంలో నాందేడ్ బయలుదేరారు. శిక్షణ శిబిరం నిర్వహించే అనంత్‌లాన్స్ వేదిక మొత్తం గులాబీ మయమైంది. నాందేడ్ వ్యాప్తంగా కేసీఆర్‌కు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు వెలిశాయి. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్, దేశ్ కీ నేత కైసే హో కేసీఆర్ జైసే హో.. దేశ్ కీ నేత కేసీఆర్ వంటి నినాదాలతో ఫ్లెక్సీలు ఆకర్షిస్తున్నాయి. నాందేడ్ విమానా శ్రయం నుంచి అనంత్‌లాన్స్ మార్గంతోపాటు రైల్వేస్టేషన్ సహా ప్రధాన కూడళ్లలో గులాబీ ఫ్లెక్సీలు సందడి చేస్తున్నాయి. కాగా, మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు శిక్షణా శిబిరాలకు తరలివచ్చారు.రెండు రోజుల శిక్షణ అనంతరం నియోజకవర్గాలవారీగా పార్టీ ప్రచార సామగ్రి.. కరపత్రాలు, గులాబీ కండువాలు, టోపీలు, వాల్‌పోస్టర్లను పార్టీ బాధ్యులకు అందజేస్తారు. వాటితోపాటు నెలరోజులపాటు చేపట్టనున్న పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించిన పుస్తకాలను కూడా నియోజక వర్గాలవారీగా పంపిణీ చేస్తారు. మహారాష్ట్ర స్థానిక కళా సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొం దించిన పాటలు, వివిధ కళారూపాలకు సంబంధించిన సాంస్కృతిక బాండాగారాన్ని సైతం పెన్‌డ్రైవ్‌ల రూపంలో అందజేయనున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో దశాబ్ది ఉత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**
తేదీ నుండి ప్రారంభమయ్యే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేసేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సిహెచ్ మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎస్ నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, వి శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్‌లు పాల్గొన్నారు. సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఉత్సవాలకు సంబంధించి రూపొందించే డాక్యుమెంటరీ చిత్రాల వివరాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియజేశారు. ఆయా శాఖలు సాధించిన ప్రధాన విజయాలను సంగ్రహించేలా ఒక డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వం నిర్దేశిరచిన ఉత్సవాలకు సంబంధించి ఆ రోజు చేపట్టే కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళికను వెంటనే సమర్పించాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రుల ప్రతిపాదనలు, సూచనలపై చర్చించి తదుపరి సూచనల కోసం ముఖ్యమంత్రికి సమర్పించనున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, డీజీపీ అంజనీకుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సునీల్ శర్మ, అధర్ సిన్హా, రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, జితేందర్, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, వాకాటి కరుణ, శ్రీనివాసరాజు, శేషాద్రి, ఎస్ ఎం రిజ్వీ, క్రిస్టినా జెడ్ చొంగ్తు, బుద్ధ ప్రకాష్, మున్సిపల్ పరిపాలన విభాగం కమిషనర్ సత్యనారాయణ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, టీఎస్ఐఐసీ ఎండీ నరసింహ రెడ్డి, టీఎస్ ఎస్‌పీడీసీఎల్ ఎండీ రఘుమా రెడ్డి ఇతర శాఖాధిపతులు పాల్గొన్నారు.

# 2వేల నోట్ల రద్దు

**మొదటిపేజీ తరువాయి..**
ప్రాంతీయ కార్యాలయాల్లో రూ.2 వేల నోట్ల మార్పిడికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. గత కొద్ది కాలంగా రూ. 2 వేల నోట్లు మార్కెట్లో చలమణి కావడం లేదు. రూ. 1000 స్థానంలో రూ. 2 వేల నోటును కేంద్రం తీసుకొచ్చింది. 2016లో పాత నోట్లను రద్దు చేసి కొత్త నోట్లను చలామణిలోకి తీసుకొచ్చింది. అప్పటి నుంచి చెలామణిలో ఉన్న రూ. 2వేల నోట్లను.. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకున్నది. రూ.2000 నోటు చలామణిపై సందేహాలకు కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ చెక్ పెట్టింది. ఈ పెద్ద నోటును చలామణి నుంచి ఉపసంహరిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వచ్చింది. ఈ మేరకు నోట్ల జారీని తక్షణమే నిలిపివేయాలంటూ దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది. అయితే సెప్టెంబర్ 30, 2023 వరకు ఈ నోట్లు చట్టబద్ధంగానే కొనసాగిస్తారు. ఇప్పటికే ఈ నోట్లు ఉన్నవారు సెప్టెంబర్ 30 లోగా బ్యాంకుల వద్ద మార్చుకోవచ్చు. ఈ మేరకు ఆర్బీఐ ప్రకటన విడుదల చేసింది.

## మార్పులు, చేర్పులు సహజం

**మొదటిపేజీ తరువాయి..**
తనకు వ్యతిరేకంగా మాట్లాడటం ప్రతిపక్షాల కర్తవ్యమని, వారిని మాట్లాడనివ్వండని అన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడవలసిన రోజు కాదని చెప్పారు. ప్రధాని మోదీ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మంత్రివర్గంలో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. న్యాయ మంత్రిత్వ శాఖ నుంచి కిరణ్ రిజిజును తొలగించి, ఆ పదవిని అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌కు అప్పగించారు. న్యాయ శాఖ మంత్రిగా బీజేపీకి నమ్మకస్థుడిగా మెలగిన రిజిజుకు తక్కువ స్థాయి ప్రొఫైల్ ఉన్న ఎర్త్ సైన్సెస్ శాఖను అప్పగించారు. న్యాయమూర్తుల నియామకానికి అనుసరిస్తున్న సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థను రిజిజు తప్పుబట్టేవారు. దీంతో కేంద్రానికి, న్యాయ వ్యవస్థకు మధ్య జగడం ఏర్పడింది.

## హామీలతో మభ్య పెడుతున్న కెసిఆర్

### బిసిలకు లక్ష రుణాల వెనక మోసం

### మండిపడ్డ బిసి సంక్షేమ సంఘం నేత కృష్ణయ్య

హైదరాబాద్,మే19(ప్రజా మంటలు) : ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తన హామీలతో బీసీలను మభ్యపెడుతున్నాడని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య విమర్శించారు. కేబినెట్ మీటింగ్‌లో



బీసీ కులవృత్తులు చేసుకొనే వారికి లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని... ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో ఇదే తరహాలో రుణాలు ఇస్తామని.. 5 లక్షల 77 వేల మంది నుంచి అప్లికేషన్లు తీసుకొని పెండింగ్‌లో పెట్టారని ఆయన మండిపడ్డారు. బీసీ బంధు కోసం తాము పోరాటాలు చేస్తే... త్వరలోనే అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్..ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కువ పన్నులు కడుతున్న బీసీలను పాలకులు బిక్షగాళ్లుగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నారని... తన వైఖరి మార్చుకోవాలని.. లేకపోతే రానున్న ఎన్నికల్లో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. హైదరాబాద్ కాచిగూడలో బిసి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. దేశంలో ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్లోని బీసీ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను మే 21న తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు బీసీ ఉద్యోగులు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ప్రణాళికలు

**మొదటిపేజీ తరువాయి..**
ప్రతినిధులు, రైతు, చిన్న పరిశ్రమల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికల వల్ల దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగిందని అన్నారు. దేశ జీడీపీకి తెలంగాణ అందిస్తున్న వాటా 2014-15 లో 4.1 శాతం ఉంటే, 2022-23లో 4.8 శాతం పెరిగింది అన్నారు. రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం సహా ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, ఫిషరీస్, గొర్రెల పంపిణీ తదితర చొరవల వల్ల వ్యవసాయం, అనుబంధ రంగాలు గణనీయమైన వృద్ధి నమోదు చేసినట్లు చెప్పారు. 2014-15 లో ఉం 16.3 శాతం ఉంటే, 2022-23 కు 18.8 శాతం పెరిగింది అన్నారు. సాగు విస్తీర్ణం పెరగటం వల్ల, పంట ఉత్పత్తి పెరిగి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అత్యధిక ధాన్యాన్ని సరఫరా చేస్తున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. విద్య, వైద్యం, గృహ సంబంధ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ ప్రభుత్వ ప్రాధాన్య రంగాలకు రుణాలు ఎక్కువగా ఇచ్చి, ప్రజల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. డైరీ, ఫిషరీస్ సంబంధిత రుణ దరఖాస్తులు తిరస్కరించకుండా అర్హులకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అవగాహన పెంచి, బ్యాంకర్స్‌తో సమన్వయం చేసుకుంటూ లబ్దిదారుల సంఖ్య పెరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా తరహాలో అన్ని జిల్లాల్లో రుణ దరఖాస్తులు పెరిగేలా చూడాలన్నారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన అందరికీ రుణాలు ఇవ్వాలని కోరారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల డబ్బును బ్యాంకుల ద్వారా లబ్దిదారులకు అందిస్తున్నామని దేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో నగదు బదిలీ మరెక్కడా లేదన్నారు. పేద ప్రజలు, వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నదని, రైతు బంధు, పంట డబ్బులు, ఆసరా పింఛన్ల డబ్బును ఎక్కడా అపవద్దని అన్నారు. డిపాజిట్ల విషయంలో తెలంగాణ ఉత్తమ స్థానంలో ఉందని, ఇదే సమయంలో బ్రాంచుల సంఖ్య కూడా పెంచాలని మంత్రి కోరారు. మారుమూల గ్రామాల్లో బ్యాంక్ బ్రాంచులు మంజూరు అయినప్పటికీ, వివిధ కారణాల వల్ల పట్టణ ప్రాంతాలకు తరలించిన బ్రాంచులను వెంటనే మంజూరు అయిన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ గ్రామీణ ప్రాంతాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని, కాబట్టి ప్రజల వ్యయ ప్రయాసలు తీర్చేలా ప్రజల వద్దకు బ్యాంక్ సేవలు తీసుకు వెళ్లాలని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పాటు అందిస్తుంది అన్నారు. ఎక్కడెక్కడ ఇలాంటి అవసరం ఉందో లీడ్ బ్యాంక్ మేనేజర్లు సమీక్షించి పూర్తి రిపోర్ట్ అందించాలన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ఆయిల్ ఫామ్ సాగుకు రుణాలు ఎక్కువగా ఇవ్వాలని, జాతీయ, రాష్ట్ర, రైతు సంక్షేమానికి ఇది దోహదపడుతుందన్నారు. వ్యాపార సానుకూల ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం గణనీయమైన వృద్ధి నమోదు చేసిందన్నారు. దీనివల్ల పెట్టుబడులు పెరగటంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక టీఎస్ ఐపాస్ విధానం వల్ల జనవరి 2022-23 లో 2,518 కొత్త పరిశ్రమల ద్వారా 20,237 కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, 72,908 మందికి ఉద్యోగ అవకాశాలు కలిగినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఏర్పరుచుకున్న లక్ష్యం ప్రకారం రూ. 54,672 కోట్లు ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమలకు రుణాల మంజూరు చేయాలని ఆదేశించారు. చిరు వ్యాపారులకు రుణాలు అందించి బ్యాంకులు వారికి అండగా నిలవాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం 60-90 శాతం దాకా సబ్సిడీలు అందిస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారతకు గాను మహిళలకు, స్వయం సహాయక బృందాలకు లక్ష్యాల మేరకు రుణాలు అందించాలని సూచించారు. స్వయం సహాయక బృందాలు సకాలంలో, పూర్తిస్థాయిలో వడ్డీలు చెల్లిస్తూ ఆదర్శంగా ఉన్నాయన్నారు. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం అధికంగా వడ్డీ వసూలు చేస్తున్నాయన్నట్లు తాము గుర్తించి, ఆయా డబ్బును తిరిగి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, రూ. 3లక్షల లోపు రుణాలకు 7శాతం, రూ. 3లక్షల నుంచి రూ.5లక్షలకు వరకు 10శాతం వడ్డీ రేటు అమలు చేయాలని సూచించారు. అన్ని బ్యాంకులు తక్షణం ఆర్‌బీఐ నిబంధనలు అనుసరించాలని, ఈ మేరకు సాఫ్ట్వేర్ చెక్ చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్లకు ఆదేశించారు. గృహ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని 100 శాతం జిల్లాలు డిజిటల్ డిస్టిక్స్ గా గుర్తింపు పొందడం గొప్ప విషయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్లను అభినందించారు. నాబార్డ్ లింక్ కార్యక్రమాల గురించి గ్రామస్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు, రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. కార్పొరేట్లకు 16 లక్షల దాకా రుణాలు వన్ టైం సెటిల్మెంట్ చేశారని, పేద ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారుల విషయంలో వారికి మేలు చేసే విధంగా ఆలోచించాలన్నారు. తద్వారా ఎన్‌పీఏ తగ్గే అవకాశం ఉంటుంది అన్నారు.



## దశాబ్దకాలం అభివృద్ధి
# ఎన్నికల స్టంట్

**మొదటిపేజీ తరువాయి..**
శుక్రవారం ఆయన హైదరాబాద్, గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం వచ్చాక కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిం దన్నారు. సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధి ప్రకటనలకే పరిమితం అవుతోందని, ఆచరణలో లేదని విమర్శించారు. దళిత బందు స్కీమ్ ప్రకటనలో ఆర్భాటం చేసిన ముఖ్యమంత్రి.. స్కీమ్ అమలులో చిత్తశుద్ధి ప్రదర్శించట్లేదన్నారు. బ్జడెట్‌లో కేటాయించిన కేటాయింపుల్లో ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. 2022-23 బ్జడెట్‌లో దళిత బంధు కేటాయింపుల ఖర్చు శూన్యమని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం ఏమైందని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రూ. 5 లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం అని చెప్పారని, ఇప్పుడు దాన్ని రూ. 3 లక్షలకు తగ్గించి ఇస్తామంటున్నారని, కేసీఆర్ ఇచ్చిన హామీలు ప్రజలు మార్చిపోతారని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రోజుకొక కొత్త తరహా వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. దళిత బందు లబ్దిదారుల ఎంపిక, స్వంత స్థలంలో ఇళ్ళ నిర్మాణంకు ఇప్పటి వరకు మార్గదర్శకాలు లేవని, క్యాబినెట్ సమావేశంలో వీటిపై అసలు చర్చనే లేదని దుయ్యబట్టారు. బీసీల అభివృద్ధికి ఇప్పటి వరకు సీఎం కేసీఆర్‌కు ఒక యాక్షన్ ఎలాన్ అంటూ లేదని, ఇప్పటికీ ఉద్యోగాల భర్తీపై ఒక్క అడుగు ముందుకు పడలేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు బ్జడెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ. 50 వేల కోట్లు క్యారీ ఫార్వర్డ్ చేశారని, ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. గిరిజన బంధు అన్నారు, ఇప్పటి వరకు దాని ఉసే లేదని, రాష్ట్రంలో కేసీఆర్ మాటలకు కాలం చెల్లిందన్నారు. అందుకే ఇప్పుడు మహారాష్ట్ర మీద పడ్డారని, ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని, కేసీఆర్ మాయ మాటలు నమ్మవద్దని జీవన్ రెడ్డి సూచించారు.

## సిబిఐ విచారణకు
# మరోమారు డుమ్మా

**మొదటిపేజీ తరువాయి..**
విచారణకు తాను హాజరుకావడం లేదని రాసిన ఎంపీ అవినాష్ రెడ్డి లేఖపై సీబీఐ ఇంకా స్పందించలేదు. వైఎస్ వివేకానందారెడ్డి హత్య కేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి మరోసారి సీబీఐ ఎదుట విచారణకు గైర్హాజరయ్యారు. శుక్రవారం సీబీఐ విచారణకు హాజరు కావాలని గత మూడు రోజుల క్రితం పులివెందుల లోని అవినాష్‌రెడ్డి ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లి నోటీసు అందజేశారు.

తనకు ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున హాజరు కాలేనని నాలుగు రోజులు గడువు కావాలని సీబీఐని కోరగా అందుకు సీబీఐ తిరస్కరించి రెండురోజులు మాత్రమే గడువిచ్చి ఈనెల 19న రావాలని నోటీస్‌లో పేర్కొన్నారు. అయితే శుక్రవారం చివరి సమయంలో తన తల్లి అనారోగ్యంతో ఉన్నారనే సమాచారంతో ఆయన హడావుడిగా పులివెందులకు బయలు దేరారు. తన తల్లికి గుండెపోటు వచ్చిందని విచారణకు రాలేనని సీబీఐకి ఆయన సమాచారం అందించారు. ఇందుకు సంబంధించిన లిఖితపూర్వకంగా తెలియజేయడానికి అవినాష్‌రెడ్డి న్యాయవాదులు సీబీఐ కార్యాలయానికి వెళ్లి లేఖను అందజేశారు.

# అభం శుభం తెలియని బాలుడు కుక్కల దాడికి బలి

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటు చేసుకుని ఉంటున్నాయి. శుక్రవారం ఉదయం చోటు అనే 6సంవత్సరాల బాలుడు దుకాణానికి వెళ్లి వస్తుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. బాలుడిపై ఏడెనిమిది కుక్కలు ఒకేసారిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి ముఖం, తల, చేతులు, కాళ్లు, మర్మం గాలపై తీవ్రంగా గాయపరిచారు. కుక్కల దాడిలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు గమనించే లోపే కుక్కలు బాలుడి ప్రాణాలను తీసేశాయి. కాజీపేట వీధుల్లో ఉంగరాలను అమ్ముకుంటూ పొట్టపోసుకుందామని వచ్చిన వలస కుటుంబానికి తీరని కడుపుకోతను మిగిల్చాయి. ముక్కుపచ్చలారని బాలుడు కుక్కల దాడిలో కన్ను మూయడం చూసిన ప్రతీ ఒక్కరికి హృదయ విదారకంగా కంట తడి పెట్టిస్తున్నాయి. బాలుడు చోటు మృతదేహాన్ని ఒడిలో పెట్టుకుని అన్నా అంటూ ఓ చిన్నారి రోదిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభం శుభం తెలియని బాలుడు కుక్కల దాడికి బలి కావ డంపై ప్రజల్లో సర్వత్రా నిరసన, ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. సోషల్ మీడియాలో దృశ్యాలను చూసిన ప్రతీ ఒక్కరి హృదయం కదిలి పోతోంది. తెలంగాణలో వరుసగా కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పో తున్నా ప్రభుత్వం పట్టించుకోదా..? అధికారులు, నాయకులపై జనాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు గాయాల పాలవుతున్నా ప్రభుత్వం నిర్లిప్తతతో ఉందంటూ నెటిజన్లు ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ఈ సంఘటన మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, జీడబ్ల్యూఎంసీ లోని పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ, పరిశీలనకు వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాల్లో పర్యటనకు వచ్చిన రోజే జరగడం గమనార్హం.



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ బ్రిజుభూషణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలని జనగామ బస్టాండ్ దగ్గర సంతకాల సేకరణలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రీ అహల్య, ఎండి షబానా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, కమిటీ సభ్యులు బి. అంజమ్మ, సిహెచ్ శ్రీలత, చంద్రకళ.

## అష్టలక్ష్మీ ఆలయములో కుంకుమార్చనలు

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):** స్థానిక బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వైశాఖమాసం చివరి రోజు అమావాస్య పర్వదినం పురస్కరించుకొని ఉదయం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, హారతి, పంచ



హారతి, తీర్థప్రసాదాలు వితరణ, అనంతరం మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులు భగవంతుని దర్శనం చేసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో మాతలు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవితం నదీ ప్రవాహం

(కవిత)

జీవితం నదీ ప్రవాహం లాంటిది
పాత నీరు పోయి కొత్త నీరు వచ్చినట్టే,
జీవితంలో..
కష్టాలు – సుఖాలు
బాధ – సంతోషం
గెలుపు – ఓటమి
స్నేహితులు – శత్రువులు
పరిచయాలు వస్తాయి పోతాయి
ఏవి శాశ్వతం కాదు
మనకు మనం తప్ప మనం చేసిన మంచి చెడులు తప్ప.
అందుకే అన్నిటిని కలుపుకొని ఆస్వాదిస్తూ చిరునవ్వుతో
నదీ ప్రవాహంలా ముందుకు సాగటమే జీవితం!!



రచన:
శ్రీలత. కె
హృదయస్పందన
జనగామ



జనగామ నుండి నర్మెట వెళ్లే రోడ్డులో పెద్ద వాగుపై వంతెన కు రంధ్రం. వెంటనే స్పందించిన వడ్లకొండ సర్పంచ్ బొల్లం శారద, ఉపసర్పంచ్ గాజే అనిల్, సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ. సృజన్, నరేష్, దుర్గప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది. వెంటనే రోడ్డుకు ఇరు వైపులా బారికేడ్లు, బోర్డుల ఏర్పాటు చేసి వాహన దారులు గనుగుపహాడ్ రోడ్ నుండి వెళ్ళాలని కోరారు.

## సిఎం కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**జనగామ నాయీ బ్రాహ్మణ సంఘం**

**జనగామ మే 19 (ప్రజామంటలు):** రాష్ట్రంలో కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న కుటుంబానికి 1 లక్ష రుపాయలు ఆర్థిక సాయం ప్రకటిస్తూ కేబినెట్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తు నాయిబ్రాహ్మణ సంఘం



జనగామ జిల్లా కమిటి ఆద్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం సిఎం కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఉన్న సెలూన్ లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం విజయవంతంగా అమలు చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్లగణేష్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, ఉపాధ్యక్షులు జిల్లా కమిటీ నాయకులు, వెంకన్న ఆనంద్ అంజయ్య, శ్రీనివాస్, పరుశు రాముడు, త్రిలోక్ వినయ్, చిరంజీవి, ఉపేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

**అక్కన్నపేట్ లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం**

**కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల**

**హుస్నాబాద్ /అక్కన్నపేట్ మే19 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల బీ ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం హుస్నాబాద్ లోని మీర్జాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శుభం గార్డెన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని, సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ బలంగా ఉందని, ప్రతి సందర్భంలోను దీన్ని రుజువు చేశామని, బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లా పనిచేసే కార్యకర్తలు ఉన్నారని వారిని కాపాడుకుంటామని వచ్చే ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి వివరించాలని, సోషల్ మీడియాను వినియోగించాలని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపను వివరించాలని కోరారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేసింది ఏమి లేదని, కానీ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ప్రజలంతా బీ ఆర్ ఎస్ వైపే ఉన్నారని, హుస్నాబాద్ లో బీ ఆర్ ఎస్ మరోసారి ఘనవిజయం సాధిస్తుందని కార్యకర్తలు ఇందుకు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

**గౌరవెల్లి సిద్ధం....**



లక్ష ఎకరాలకు సాగునీరు అందించే గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం దాదాపుగా పూర్తయిందని, ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఈ ప్రాంత కరువును శాశ్వతంగా గౌరవెల్లి ప్రాజెక్టు దూరం చేస్తుందని, హుస్నాబాద్ ను సస్యశ్యామలం చేస్తుందని, ఇటీవల మంత్రి కేటీఆర్ పర్యటించినప్పుడు గౌరవెల్లి ప్రాజెక్టును ప్రస్తావించారని గుర్తు చేసారు. ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసేందుకు సి ఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషి చేసారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా గౌరవెల్లిని పూర్తి చేశామని, ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు కల నిజం కాబోతోందని అయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట్ జెడ్పిటిసి భూక్యా మంగ శ్రీనివాస్ అక్కన్నపేట్ ఎంపీపీ గుగులోతు లక్ష్మీ బీలు నాయక్, అక్కన్నపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు పేసరు సాంబరాజు మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ కి మాస్క్, స్టికర్

**నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై చీటింగ్ కేసు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాబులాల్**

**హనుమకొండ మే 19 ( ప్రజా మంటలు) :** ఎంజిఎం జంక్షన్ వద్ద వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీ నిర్వహిస్తుండగా 9 మంది వ్యక్తులు కొవ్వూరి సాయిచరణ్, కందుల శ్వేత, పులి రామ్, దూపాటి శ్రవణ్, దొడ్డిపాటి హేమంత్ కుమార్, చక్క రమేష్, యస్డి జాఫర్, పందిపోటు హరి మరియు గోవింద్ సాయికుమార్ లు ఉద్దేశ పూర్వకంగా మోటార్ సైకిల్ ల యొక్క ముందర మరియు వెనక వైపు నంబర్ ప్లేట్స్ లేకుండ, నంబర్ ప్లేట్స్ ట్యాపెరింగ్ చేసి, నంబర్ ప్లేట్ మీద స్టికర్ అతికించి, నంబర్ ప్లేట్స్ కి మాస్కు పెట్టి వాహనాలు నడుపుతుండగా వారిని పట్టుకొని మట్టే వాడ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 420 ఐపిసి (చీటింగ్) కింద కేసు నమోదు చేశారు. ఇలా ఎవరైనా ఉద్దేశ్య పూర్వకంగా



నడిపినట్లు దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాబులాల్ మరియు ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండ్లెపు అర్జున్ మోచి

**కోరుట్ల టౌన్ మే 19 (ప్రజామంటలు):** ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కొండ్లెపు అర్జున్ మోచి ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొండ్లెపు అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నిపథకాలలో ఎస్సీలలో ఉన్న 57 ఉప కులాలు తీవ్ర అన్యాయానికి గురవు తున్నారని మొదటి విడత "దళితబందు" లో ఉపకులాలు ఒక్క శాతం కూడా లబ్ది పొందలేదని, అవి కేవలం మాల, మాదిగ కులాలు. అందులో అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే దక్కాయని, అందులో కూడా స్థానిక నేతలకు కమిషన్లు ఇచ్చిన వారికే దళితబంధు దక్కిందన్న విషయం అన్నీ వార్తా పత్రికల్లో ప్రధాన వార్తగా నిలిచిందని కావున



దళితుల అభివృద్ధి పై చిత్తశుద్ది ఉంటే దళితులలో అత్యంత వెనుకబడిన మోచి, చిందు, హోలియ దాసరి, మాంగ్, మహర్, నేతకానీ, మాలజంగం, బేడ బుడగ జంగం, సమగర, బైండ్ల, డక్కలి, గోసంగీ, బ్యాగరి, మష్టిన్, దొంబరా, బ్యాగర,మిథ అయ్యావార్లు మొదలైన ఎస్సీ 57 ఉపకులాలకు రెండవ విడత "దళిత బందు"లో 40 శాతం కేటాయించాలని అన్నారు. ఎస్సీ 57 ఉపకులాల ప్రజల హక్కుల సాధన కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని ఉపకులాల ఐక్యతకు,సంఘ బలోపేతం కోసం సంఘ నిర్ణయం మేరకు నియామాల పరిధిలో విశేష కృషి చేస్తానని అన్నారు. నాపై పూర్తి విశ్వాసం ఉంచి మోచి కులం నుండి నన్ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వేంకటేశం కు అలాగే నియామకానికి సహకరించిన ఉపకులాల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# భజరంగ్ దళ్ కార్యకర్తలపై కేసులు వేయడాన్ని ఖండిస్తున్నాం

**కోరుట్ల టౌన్ మే 20 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో శిశుమందిర్ పాఠశాల లో ఏర్పాటు చేసిన






పత్రిక సమావేశం లో భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాములు మాట్లాడుతూ మొన్న జగిత్యాల లో బస్సు లో ఇద్దరు ఆడవాళ్ళ మధ్య జరిగిన గొడవని మతం రంగు పులిమి ఇద్దరి వ్యక్తుల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించాల్సిన దానిని విద్వేషంగా సృష్టించి MIM పార్టీ చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి SI అనిల్ యాదవ్ ను సస్పెండ్ చేయడం హేయమైన చర్యగా భా విస్తున్నామని, ఆ విషయమై కోరుట్ల పట్టణంలో భజరంగ్ దళ్ చేపట్టిన బంద్ లో పోలీస్ అధికారులు అత్యుత్సహంతో కార్యకర్తలపై కేసులు వేయడం మరియు కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు అందరం ఏకమై జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేయ డానికి అయినా హైకోర్టులో ఇలాంటి పోలీస్ వాళ్ళ అక్రమాలను తీసుకెళ్లి పోరాడటానికి అయినా సిద్ధంగా ఉంటా మని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## మే 22 న గొల్ల కురుమలచే కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**- జయప్రదం చేయండి**

**జనగామ మే 19 (ప్రజామంటలు):** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమీటి పిలుపు మేరకు రాష్ట్రం లోని ఈనెల 22న అన్ని కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ కోరారు. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి సమావేశం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన జరుగగా ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని అన్నారే తప్ప ఒక్క స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారన్నారు. గొర్రెలకు బదులుగా నగదు ఇవ్వాలని, జీవో 559, 1016 లను అమలు పరుచాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్లకూరుమలకు నెలకు 3000 పింఛన్ ఇవ్వాలని, గొర్రెలకు ఇన్సూరెన్స్ పథకం ప్రభుత్వం ఉచితంగా చేపట్టాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కారునికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, గ్రామాలలో గొల్లకురుమల పైన అగ్రవర్ణాల దాడుల నుండి రక్షణ కల్పించాలని, గ్రామ సోసైటీలో కొత్త సభ్యులకు సభ్యత్వం ఇవ్వాలని వెంటనే ఎన్నికలు నిర్వహించి జిల్లా సోసైటీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జనగామ టౌన్ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జి. యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయన బాలరాజులు పాల్గొన్నారు.

## టిపివైఎస్ సారంగపూర్ మండల అధ్యక్షులుగా శేఖర్

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సారంగపూర్ మండల అధ్యక్షులుగా మ్యాకల శేఖర్ ను నియమిస్తూ టిఏవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ ఉత్తర్వులు జారీచేశారు. శుక్రవారం టిఏవైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిఏవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



పేట భాస్కర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ భావజాల వ్యాప్తికి దళిత బహుజన ప్రజా సంఘాల హక్కులకై నిరంతరం ఉద్యమించాలని నూతన మండల అద్యక్షులు శేఖర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, టిఏవైఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, ఉపాధ్యక్షులు ఎస్.రాజ్యయ్య మల్లాపూర్, మేడిపల్లి అధ్యక్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, కుందారాపు బాలరాజు లు శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



జనగామ టౌన్లో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం అన్ని ప్రధాన కారణం రోడ్లు డివైడ్ పక్కన మట్టి, గడ్డి పొదల తొలిగింపు. పరిశీలించిన చైర్మన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ రజిత, ఇన్చార్జి శానిటేషన్ ఎం. మధు, వార్డ్ ఆఫీసర్ సిహెచ్ నర్సయ్య, జవాన్ టి. భాస్కర్.

## సుందరగిరి విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా రాంపల్లి వెంకటాచారి**

**చిగురుమామిడి మే 19 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండల విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ ఆధ్వర్యంలో సుందరగిరి విశ్వబ్రాహ్మణ గ్రామ నూతన కమిటీ ఎన్నుకున్నారు. దీనికి ముఖ్య అతిధులుగా మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి





హాజరయ్యారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా రాంపల్లి వెంకటా చారి, ప్రధాన కార్యదర్శి సిలుమోజు రాజ్ కుమార్ కోశాధికారి సిలు మోజు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీరామోజు వెంకటేష్ కందుకూరి వెంక టేష్ ,సహాయ కార్యదర్శులు శ్రీరామోజు రాములు, విశ్వపతి వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు కందుకూరి లక్ష్మణ్, రామోజీ చంద్రమౌళి, ప్రచార కార్యదర్శులు రామోజీ అంజి, సిలుమోజు విష్ణువర్ధనచారి, గౌరవ సలహాదారులు కందుకూరి సత్యనారాయణ, సంఘ సభ్యులు కందుకూరి శ్రీనివాస్, సిలుమోజు శ్రీనివాస్, రామోజు కార్తీక్, కందుకూరి ఈశ్వ రయ్య, శ్రీరామోజు సంజీవ్‌లు పాల్గొన్నారు.

## కుల వృత్తులను గౌరవించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్

**సైదాపూర్ మే 19 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ నాయకత్వంలో దేశంలోనే లేని ఒక తెలంగాణ రాష్ట్రంలోనే పలు సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు అతీతంగా పరిపాలన విధానంలో మార్పులు చేర్పులు చేసి ప్రతి కుల వృత్తి పరంగా ప్రతి పేదోడి కుటుంబంకు లక్ష రూపాయలు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలందరకు వారి గడపకి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి వారి బాగోగులు చూస్తున్నరాని మండల పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు పాలన అద్దం పట్టాలి!

కర్నాటకానికి తాత్కాలిక ఉపశమనం మాత్రమే దక్కిందని భావించాలి. ఎందుకంటే డికె శివకుమార్‌ను బుజ్జగించడం వల్ల మాత్రమే ఇది సాధ్యమయ్యింది. సిద్దరామయ్యకు గతంలో సిఎంగా అవకాశం ఇచ్చినా.. మళ్లీ ఆయనకే అవకాశం ఇవ్వడం ద్వారా నివురుగప్పిన నిప్పును కాంగ్రెస్ పక్కన పెట్టుకుంది. కాంగ్రెస్‌లో బుజ్జగింపుల పర్వం ఎప్పుడూ తాత్కాలికమే అని గుర్తించాలి. అలాగే కష్టపడేవారు ఒకరైతే..పీఠం తన్నుకు పోయేవారు మరొకరు అన్న సామెత కాంగ్రెస్‌కు బాగా నప్పుతుంది. బిజెపి ప్రభుత్వ హయాంలో కేసులను, జైళ్లను ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తి డికె శివకుమారు. మొన్నటి ఎన్నికల్లో సర్వశక్తులను ఒడ్డి, ఆర్థిక, అంగబలా లను సమకూర్చిందీ శివకుమారే. నిజానికి ఆయనే అసలుసిసలు నాయకుడు. సిఎం పదవి న్యాయంగా దక్కాల్సింది కూడా ఆయనకే. కానీ రాజీ కుదిర్చారు. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ ఇలాగే చేసి అసలు వారిని పక్కన పెట్టింది. అందుకే మధ్యప్రదేశ్‌లో కమలనాథ్ ప్రభుత్వం కుప్పకూలింది.రాజస్థాన్ లో సచిన్ పైలట్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల చివరి వరకు అధికారం కోసం కొట్లాట తప్పలేదు. ఇప్పుడు కర్నాటకలోనూ రేపు అదే పరిస్థితి రాదని చెప్పలేం. ఎందుకంటే బిజెపి గోతికాడ నక్కలాగా కాచుకుని కూర్చుంటుంది. ప్రభుత్వాలను కూల్చి అయినా పంతం నెరవేర్చుకుంటుంది. అవకాశం వస్తే డికెను కూడా ముగ్గులోకి దించి సిఎం పదవిని ఎరవేసినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. అయితే ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పు లేదు. ఎందుకంటే మరో ఏడాదిలో సార్వత్రిక ఎన్నికల ముందు బిజెపి ఇలింటి విన్యాసాలు చేయక పోవచ్చు. కాకపోతే శివకుమార్ ఆత్మాభిమానం దెబ్బతినకుండా కాంగ్రెస్ పార్టీ, సిద్దరామయ్యలు కూడా అసలుసిసలు సిఎంగా డికెకు గౌరవం ఇస్తూ పోవాలి. కర్నాటకలో కాంగ్రెస్ ఘనవిజయానికి డికె శివకుమార్ ప్రధాన కారకుడన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. బీజేపీని ఫార్టీపర్సెంట్ సర్కార్‌గా అభివర్ణిస్తూ ప్రజల్లో దానిపట్ల వ్యతిరేకత రావడానికి వ్యూహాలను పన్నిన దిట్ట శివకుమార్. తనను కేసులతో వేధించినా ఎక్కడా రాజీపడ లేదు. ఎన్నికల వ్యూహాలను నిర్మించడం, పార్టీ హామీలను ప్రచారంచేయడం, సమస్త వనరులను సమకూ ర్చడం వరకు అన్నీ ఆయనే చూసుకున్నారు.పార్టీకి ఆర్థికంగా, అంగబలంగా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చిన డీకే మీద బీజేపీ కక్షకట్టడం అందరికీ తెలిసిందే. ఎలాగైనా శికుమార్‌ను ఎన్నికల్లో పాల్గొనకుండా కేసులు బనాయిస్తూ వచ్చారు. చివరకు జైలుకు కూడా పంపారు. అయినా ఆయన ఎక్కడా లొంగిపోలేదు. కర్ణాటక ఎన్నికలముందు కేంద్రప్రభుత్వ సంస్థలు విరుచుకుపడి ఆయన ఆర్థికమూలాలు కత్తిరించే పని జరిగింది. సార్వత్రక ఎన్నికలు ముందు ఆయనను వదిలిపెట్టే పరిస్థితులు కూడా లేవు. కంటినిండా నిద్ర లేకుండా చేశారు. బీజేపీ పక్షాన పనిచేస్తున్నావంటూ 'నలాయక్' అని డీజీపీ ప్రవీణ్‌సూద్‌ను డీకే స్వయంగా దూషించారు. ఇప్పుడాయన



సీబీఐ అధినేత అయ్యారు. బీజేపీ ఇంతగా కక్షకట్టిన నేపథ్యంలో డికె డీలా పడితే చాలని బిజెపి భావించింది. అయితే ప్రజలు డికెకు అండగా నిలిచారు. ఆయన వ్యూహాలకు అనుగుణంగా ముందుకు సాగారు. అయితే అధిష్టానం ఎందుకనో సిద్దరామయ్యకే మొగ్గ చూపింది. కాగ్రెస్ దూకుడు రాజకీయాలను పక్కన పెట్టి మూస రాజకీయాలను అవలం బిస్తోంది. గతంలో సిద్దరామయ్య సిఎంగా పని చేశారు.

ఇప్పుడు శివకుమార్‌కు అవకాశం ఇద్దామని గట్టిగా అనలేక పోయారు. ముఖ్యమంత్రి ఎంపిక పక్రియలో జాప్యం జరగడానికి ఇదే ప్రధాన కారణం. ఇద్దరు బలమైన స్థానిక నేతలు ఉన్నతపదవికి పోటీపడుతున్నప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం ఆచితూచి అడుగువేయాల్సిందే. అధి ష్ఠానానిదే అంతిమనిర్ణయం అని మాటవరుసకు అన్నంతమాత్రాన ఇద్దరు యోధుల మధ్య సయోధ్య సాధించకుండా ఎవరో ఒకరిని రుద్దడం ఎంత ప్రమాదమో కాంగ్రెస్‌కు తెలుసు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కనబరిచిన విశ్వాసాన్ని నిలుపు కోవాలన్నా, కనీసం సార్వత్రక ఎన్నికల వరకూ సయోధ్య కనిపించాలన్నా అధికారాల పంపకం జాగ్రత్తగా జరగాల్సిందేనని గుర్తించి నిర్ణయం తీసుకున్నట్లుగా ఉంది. కర్నాటకలోకాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో, సిద్దరామయ్య, శివకుమార్‌ల సారథ్యంలో పూర్తిగా స్థానిక అంశాలు, వ్యూహాలను పన్నడంతో సాధించిన విజయం ఇది. సోనియా ప్రమేయంతోనే డీకే దిగివచ్చివుంటారు. ప్రస్తుతానికైతే సయోధ్యతో ప్రభుత్వం సాగుతుంది. ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, సార్వత్రక ఎన్నికల వరకూ డికెనే పిసిసి అధ్యక్షుడిగా ఉంటారు కాబట్టి ముప్పు ఉండకపోవచ్చు. అన్ని కులాలు, మతాలవారిలోనూ మంచిపేరు ఉండటం, ఎక్కువమంది ఎమ్మెల్యేలు మొగ్గుచూపడం, బీజేపీ మత ఎజెండాను ఓ బలమైన ఓబీసీ నేతగా వమ్ముచేయగల సమర్థత ఉండటం సిద్దరామయ్యకు కలసి వచ్చింది. ఐదేళ్లక్రితం జనతాదళ్ సెక్యులర్‌తో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసినా మరుసటి ఏడాది సార్వత్రక ఎన్నికల్లో బీజేపీ అత్యధికస్థానాలు గెలుచు కుంది. బీజేపీ ఓటుబ్యాంకు అనుకున్న కులాలు, వర్గాలు, ప్రాంతాలు కూడా ఈమారు కాంగ్రెస్‌వైపు మొగ్గారు. అయితే ఈ వ్యూహాలను పన్ని అమలు చేసిన దిట్టగా శివకుమార్ ముందుంటారు. ఇదే క్రమంలో కర్నాటక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాల్సి ఉంది. ఇవన్నీ కూడా చిత్తశు ద్ధితో చేస్తూ ముందుకు సాగాలి.

అప్పుడే సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ బలపడగలదు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ బలహీన పడితే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కుప్పకూలడం ఖాయం. మధ్యప్రదేశ్, రాజస్తాన్ అనుభవాలు తెరపైకి వస్తాయని గుర్తించాలి. అలాంటి అవకాశాలు, ప్రమాదాలు రాకుండా కర్నాటకలో ఆదర్శ పాలనకు బీజం పడాలి. కాంగ్రెస్ మార్కు రాజకీయాలు, పాలనకు భిన్నంగా సాగాలి. అప్పుడు సిద్దరమాయ్య కూడా ప్రజామోదోగ్య నేతగా ఎదుగుతారు.





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## దొంగతనం తప్పే!

అమరావతి నగరంలోని విశ్రాంతి అటవి శాఖ అధికారి రాఘవయ్య తాత ఇంటి అరుగుపై ఆవాడకట్టు లోని పిల్లలు అందరూ నీతికథ వినడానికి చేరారు. అందరికి మిఠాయిలు పంచిన రాఘవయ్యతాతయ్య'



బాలలు దొంగతనం చేయడం చాలాతప్పు. మనం మన అవసరాలకు ఎలా ధనం దాచుకుంటామో ఎదటివారు కూడా వారి అవసరాలకు దాచుకుంటారు. వారి కష్టార్జితాన్ని దోచుకోవడం తప్పు. దొంగతనం చేసినవారు ఏదో ఒక రోజు పట్టుపడక తప్పదు అప్పుడు సమాజాంలో వారికి తగిన మర్యాదా మన్ననలు ఉండవు. అలాంటి వారికథ చెపుతాను వినండి.

పూర్వం గుంటూరు గ్రామంలో సోమయ్య,శివయ్య అనేవారు ఇరుగు పొరుగుగా నివశిస్తుండేవారు. సోమయ్య ఇంటి ఆవరణలో ఆవీధి లోని పలువురి కోళ్ళు తిరుగుతుండేవి. కోళ్ళు ఊరివాళ్ళవి అయినా అవి తన ఇంట పెట్టే గుడ్లు దొంగిలిస్తూండంతో పాటు,పలుమార్లు తన ఇంటి ఆవరణలో తిరుగుతున్నఇతరుల కోళ్ళను ఎవ్వరూ చూడకుండా పట్టుకుని చంపి వండుకు తినేవాడు సోమయ్య.

ఒక రోజు శివయ్య కోడిపుంజు కనిపించకుండా పోయింది. అది సోమయ్య చేసిన పని అని తెలిసి,న్యాయాధికారిని కలసి జరిగిన విషయం విన్నవించాడు.

సోమయ్య,శివయ్యలను తన వద్దకు పిలిపించిన న్యాయాధికారి 'సోమయ్య నీవు శివయ్య కోడిని అపహరించావని ఫిర్యాదు చేసాడు దీనికి నీసమాధానం ఏమిటి?'అన్నాడు.

'అయ్యా నేను నిర్ధోషిని శివయ్య ఆరోపణ నిరూపించే సాక్ష్యం చూపమనండి'అన్నాడు సోమయ్య. ఇప్పటికే పలువురు సోమయ్యపై ఫిర్యాదు చేసినా సాక్ష్యం లేదు కనుక తాను ఏమి చేయలేకపోయాడు. ఎలాగైనా సోమయ్యను శిక్షించాలి అనుకున్న న్యాయాధికారి'రేపు ఉదయం సరిగ్గా పదిగంటలకు రచ్చబండ వద్దకు మీఇద్దరూ రండి'అని సోమయ్య శివయ్యలను పంపించాడు. తనకు నమ్మకమైన మిత్రులను ఇద్దరిని పిలిపించి రేపు ఉదయం సోమయ్య రచ్చబండకు చేరువగా రాగానే వీధిలో చేయవలసిన పని వివరించాడు న్యాయాధికారి. అతని ఇద్దరి మిత్రులు అలాగే అని వెళ్ళిపోయారు.

మరు దినం ఉదయం సోమయ్య బయలు దేరి రచ్చబండకు వచ్చేదారిలో జనంతో కలసి నడవ సాగాడు. రచ్చబండకు చేరువరాగానే 'సోమయ్య వెనుకనుండి ఎవరో 'ఏమండోయ్ మీతలపాగాపై కోడి ఈకలు ఉన్నవి'అన్నారు. ఆవీధిలోని జనం అందరిలో శివయ్య ఒక్కడే ఉలిక్కిపడి గబగబా తన తలపాగా తీసి విదిలించాడు.

'గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తముడు కున్నట్లు,కోడి ఈకలు అంటే ఈవీధిలో ఇంతమంది ఉండగా నువ్వు ఎందుకు తలపాగా ఊడదీసి చూసుకుంటున్నావు సోమయ్య'అన్నాడు చెట్టు చాటునుండి చేరువుగా వచ్చిన న్యాయాధికారి. తత్తరపడ్డ సోమయ్య మాటలు తడబడ్డాయి. 'నీఇంటి పెరటిలో పలుకోళ్ళ ఈకలు గోతిలో దొరికాయి. నిజం ఒప్పుకుంటే శిక్ష తగ్గుతుంది'అన్నాడు న్యాయాధికారి.

తన తప్పు ఒప్పుకుని కోళ్ళ యజమానులు అందరికి ధనం చెల్లించాడు సోమయ్య. అయినప్పటికి దొంగకోళ్ళ సోమయ్య అని అందరూ పిలవడంతో అవమానం భరించలేక ఊరు వదలి దూరం గా ఎటో వెళ్ళి పోయాడు. బాలలు విన్నారుగా దొంగతనం వలన ఇటువంటి కష్టాలు ఎన్నో అనుభవించవలసి వస్తుంది. కనుక మీ జీవితంలో ఎన్నడూ దొంగ తనం చేయకండి. చేసేవారిని ప్రోత్సహించకండి'అన్నాడు రాఘవయ్య తాత. బుద్ధిగా తల ఊపారు పిల్లలంతా.

– డా. బెల్లంకొండ నాగేశ్వరరావు. చెన్నయ్
9884429899.

# ఇడికి సుప్రీం మొట్టికాయలు!

దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించొద్దని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ (ఇడి)ను సుప్రీంకోర్టు హెచ్చరించడం ఎంత కాలంగానో ఎదురు చూస్తున్న ఒక మంచి పరిణామం. కేంద్రం సిబిఐ, ఇడిలను దుర్వినియోగం చేస్తున్నదని 14 ప్రతిపక్ష పార్టీలు దాఖలు చేసిన పిటిషన్‌ను గత ఏప్రిల్ 5న భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డి.వై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దీవాలాల ధర్మాసనం తిరస్కరించింది. దానితో ఇడి, సిబిఐల ఆగడాలకు, ప్రతిపక్ష నేతలపై వాటిని విచక్షణ లేకుండా కేంద్రం ప్రయోగించడానికి హద్దు, అపు వుండబోవనే ఆందోళనకు ప్రజాస్వామ్య ప్రియులు గురయ్యారు.

రూ.2000 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్‌ను ఇరికించడానికి ఇడి తమ రాష్ట్రంలో భయానక స్థితిని సృష్టిస్తున్నదంటూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో మొన్న మంగళవారం నాడు న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, అసనుద్దీన్ అమానుల్లాల ధర్మాసనం ఈ మేరకు ఆ కేంద్ర దర్యాప్తు సంస్థను తీవ్రంగా హెచ్చరించింది. ఇడి తన విధి నిర్వహణలో భాగంగా అవతలి వారిని బెదిరించి, భయపెట్టినట్లయితే అది చేయదలచుకొనే మంచికి కూడా చెడు జరుగుతుందని, మంచి కోసం తాను చేసే కృషిని సైతం అనుమానించవలసి వస్తుందని ధర్మాసనం పేర్కొన్నది.



చత్తీస్‌గఢ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ, విచారణ సమయంలో ఇడి తమను శారీరక, మానసిక హింసకు గురి చేసిందని ఆ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు 52 మంది ఫిర్యాదు చేసినట్టు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్ళారు. వాస్తవానికి రాజ్యాంగం 131వ అధికరణ ప్రకారం కేంద్ర చట్టాన్ని సవాలు చేసే అధికారం తనకున్నదని చత్తీస్‌గఢ్ ఇటీవల ఒక పిటిషన్‌లో పేర్కొన్నది. మనీ లాండరింగ్ చట్టంలోని కొన్ని నిబంధనలను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశమున్నదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఒక ప్రత్యేక పిటిషన్‌లో సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చింది. ఇడి కొంత మంది ఎక్సైజ్ అధికారులను భౌతికంగా హింసించిందని తెల్లకాగితాల మీద, ముందే తయారు చేసిన పత్రాలపైన సంతకాలు చేయాలని బలవంతపెట్టిందని చత్తీస్‌గఢ్ పేర్కొన్నది. ఇడి చర్యల వల్ల రాష్ట్రంలో ప్రభుత్వం సవ్యంగా పరిపాలన సాగించలేని పరిస్థితి తలెత్తిందని ఫిర్యాదు చేసింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ, ఇడి దాడులు విచక్షణా రహితంగా, విచ్చలవిడిగా సాగుతున్న విషయాన్ని ప్రత్యేకించి నిరూపించనవసరం లేదు.

2004లో ఇడి 112 దాడులు మాత్రమే జరుపగా, 2022లో ఈ సంఖ్య 3,010కి చేరింది. అంటే 27 రెట్లు పెరిగింది. ఈ సమాచారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి గత ఏడాది జులై 27న స్వయంగా రాజ్యసభకు తెలియజేశారు. 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులను ఇడి జప్తు చేసింది. అదే యుపిఎ ప్రభుత్వ హయాంలో (2004 05 నుంచి 201314 వరకు) కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తయ్యాయి. ఇలా ఇబ్బడి ముబ్బడిగా ఇడి పెడుతున్న కేసులన్నీ బిజెపియేతర రాష్ట్రాల్లోనే అన్నది అందరూ గమనించవలసిన ఒక కఠోర సత్యం. ఈ కేసుల్లో 95% ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో నమోదైనవే. నితీశ్ కుమార్ బిజెపితో తెగతెంపులు చేసుకొని ఆ వెంటనే రాష్ట్రీయ జనతాదళ్ మద్దతుతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత విశ్వాస పరీక్షకు నిలబడడానికి ముందు ఉన్నపళంగా లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన 25 చోట్ల సిబిఐ దాడులు జరిగాయి. 200809లో లాలూ రైల్వే మంత్రిగా వుండగా ఉద్యోగాల కోసం భూమిని లంచంగా తీసుకొన్నారంటూ దాఖలైన కేసుకు సంబంధించి ఇన్నాళ్ళ తర్వాత ఇప్పుడు సిబిఐ దాడి చేయడంలోని ఆంతర్యం తెలిసిందే.

ఆర్‌జెడి మెడలు వంచి నితీశ్ కుమార్‌కు మద్దతు ఉపసంహరించుకొనేలా చేయడానికి తప్ప ఇంకెందుకు ఈ దాడులు జరిపినట్టు? బిజెపి రాష్ట్రాలన్నింటా సత్యహరిశ్చంద్రులే పరిపాలిస్తున్న చందంగా కేవలం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోనే సిబిఐ, ఇడి దాడులు జరగడంపై ఒక బిఆర్‌ఎస్ నేత గతంలో ఆశ్చర్యం వెలిబుచ్చారు. కర్ణాటకలో ప్రతి కాంట్రాక్టుకు 40% కమీషన్ తీసుకున్నందుకే కదా అక్కడి బిజెపి ప్రభుత్వాన్ని నిన్న మొన్ననే ఆ రాష్ట్ర ప్రజలు గద్దె దింపి ఆ పార్టీని శంకరగిరిమాన్యాలు పట్టించారు. అక్కడ బొమ్మై మంత్రి వర్గంలోని ఒక్క మంత్రి మీద కూడా ఇడి దాడులు, సోదాలు ఎందుకు జరగలేదు? చత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి సిబిఐ, ఇడిలు తమపై దృష్టి కేంద్రీకరించాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగేల్ ఆరోపించిన మాట అవాస్తవమని భావించలేము. దొడ్డి దారిలో పాయసం తినమరిగినవారు దానిని మానుకోలేరు. సకాలంలో ఇడిని హెచ్చరించినందుకు సుప్రీంకోర్టును ప్రశంసించాలి.

## ఇందిరా గాంధీని పార్టీ నుండి బహిష్కరించిన బ్రహ్మానందరెడ్డి

### మే 20...కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతి

భారత దేశ రాజకీయాలను ఒంటి చేత్తో కొంతకాలం శాసించిన ఇందిరా గాంధీని స్వంత పార్టీ కాంగ్రెస్ నుండి బహిష్కరించింది ఎవరో తెలుసా? ఆయన అపార రాజకీయ అనుభవం కలిగిన నాటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒక తెలుగు వారు కావడం విశేషం. ఆయనే రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిన దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి గుంటూరుకు చెందిన కాకలు తీరిన నాయకుడు కాసు బ్రహ్మానందరెడ్డి. ఆనాటి కాంగ్రెస్ పెటెంట్ సింబల్ అయిన ఆవుదూడ గుర్తు కనుమరుగు అయి, నిట్టనిలువునా రెండుగా చీలిన కాంగ్రెస్ చీలి పోయిన ఈ సంఘటన గురించి తెలుసు కోవాలంటే నాలుగు, అయిదు దశాబ్దాల క్రితం నాటికి వెళ్లాల్సిందే..



స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరాగాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు.

అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగి, అలా ఎన్నికైన అతి కొద్ది మంది అధ్యక్షులలో ఆయన ఒకరు. దాంతో 1978 జనవరి 1న ఇందిరను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అప్పటి అధ్యక్షుడు కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అలా ఒక వర్గానికి ఇందిరాగాంధీ నాయకత్వం వహించగా, మరో వర్గానికి కాసు సారథ్యం వహించాడు. "ఇందిరా కాంగ్రెస్" కు పోటీగా ఆయన నేతృత్వంలోని పార్టీ ఆయన పేరుతోనే "రెడ్డి కాంగ్రెస్"గా రూపాంతరం చెందింది.

కాసు బ్రహ్మానందరెడ్డి (జూలై 28, 1909 – మే 20, 1994) బ్రహ్మానందరెడ్డి 1909 జూలై 28 న గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన తూబాడు గ్రామంలో జన్మించారు.

పన్నెండటవ ఏట విజయవాడ కాంగ్రెసు సదస్సుకు విచ్చేసిన మహాత్మా గాంధీని సందర్శించారు. గాంధీజీ బోధనలో ప్రభావితుడై జీవితాంతం గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సాహచర్యం, బోధనలు అతనిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపాయి. లా ప్రాక్టీసును పక్కనబెట్టి బ్రిటిషు వారిపై పోరాటానికి నడుం బిగించి, పలు మార్లుపోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1942లో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, గుంటూరు జిల్లాకు చెందిన తల పండిన రాజకీయ దురంధరుడు కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రి పదవులతో పాటు అనేక పార్టీ పదవులను నిర్వహించారు. జిల్లాబోర్డు సభ్యునిగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించి, మొదటి సారిగా 1946 లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్నాడు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సీపీఐ అభ్యర్థి కోలా సుబ్బారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఫిరంగిపురం నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1952నుండి 1956 వరకు రాష్ట్ర కాంగ్రెసు కమిటికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులంతా ఆంధ్రప్రదేశ్ లోనూ సభ్యులుగా కొనసాగారు. ఆ విధంగా బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడై, నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో పురపాలన శాఖ మంత్రిగా, దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ, ఆర్థిక శాఖలు నిర్వహించారు. 1964 ఫిబ్రవరి 29 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఉవ్వెత్తున ఎగసిన అప్పటి తెలంగాణ ఉద్యమం కారణంగా కాసు... 1971 సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. పీవీ నరసింహారావు సీఎం అయ్యారు. అలా కాసు, కేంద్రమంత్రి వర్గంలో 1974 వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టి, కమ్యూనికేషన్, హోం, పరిశ్రమల శాఖలను నిర్వహించాడు.1978 లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఫలితంగా రెడ్డి కాంగ్రెసును 1980 లో ఇందిరా కాంగ్రెసులో విలీనం చేశారు.

బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ పనులు కాసు హయాంలోనే పూర్తయ్యాయి. సాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నాగార్జున సాగర్ మొదటిదశ పూర్తి కాగానే, 1966 ఫిబ్రవరి ఆగస్టు 3న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత వరదాయిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన క్లియరెన్సుల మంజూరు, నిధులు సమకూర్చడానికి కాసు బ్రహ్మానంద రెడ్డి కృషి చేసారు. పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. అప్పట్లో ఎల్.ఐ.సి.నుంచి పది కోట్ల రూపాయల రుణాన్ని తీసుకుని బలహీనవర్గాల వారికి ఇళ్లు నిర్మించారు. ఆయన హయాంలో పంచాయతీ చట్టం అమలులోకి తెచ్చారు.

కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన బ్రహ్మానందరెడ్డి 1994 మే 20న హైదరాబాద్‌లో మరణించారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## ప్రేమ పెళ్లిళ్లలో పెటాకులే ఎక్కువ!

ప్రేమ పెళ్లిళ్లలో అధికం చివరికి విడాకులకే దారితీస్తున్నాయా? అవుననే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశంలో ఎక్కువగా విడాకుల కేసులు ప్రేమ చేసుకున్న వారి నుంచే దాఖలు అవుతున్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం పేర్కొంది. తమ ముందుకు వచ్చిన ఓ జంట విడాకుల కేసు విచారణ దశలో న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, సంజయ్ కరోల్‌తో కూడిన ధర్మాసనం ప్రేమ పెళ్లిళ్లు ఈ విధంగా విడిపోవడానికి ఎందుకు దారితీస్తున్నాయని ధర్మసందేహం వ్యక్తం చేసింది. ఓ వ్యక్తి తాను క్రిస్టియన్ మతం స్వీకరించాలని అనుకుంటున్నానని అయితే దీనిపై వైవాహిక తగవు ఏర్పడిందని పేర్కొంటూ ట్రాన్స్‌ఫర్ పిటిషన్ వేశారు.



పరిశీలించిన ధర్మాసనం ఈ కేసులో కూడా జంటది ప్రేమ వివాహమే అని తమకు తెలిసిందని , ఎక్కువ విడాకులు కేసులు ప్రేమ పెళ్లిళ్ల వారివే వస్తున్నాయని తెలిపింది. ఈ నెల 1వ తేదీన ఈ కేసుకు సంబంధించి ఈ విషయంలో మధ్యవర్తిత్వానికి సూచించింది. అయితే ఈ వ్యక్తి దీనికి సమ్మతించలేదు. దీనితో ఆయన సమ్మతి లేకుండానే విడాకులు మంజూరు చేస్తామని కోర్టు తెలిపింది. ఇటీవలే రాజ్యాంగ ధర్మాసనం విడాకుల మంజూరీ, తక్షణ చర్యకు అవకాశం కల్పిస్తూ తీర్పు వెలువరించిన విషయాన్ని ఈ ద్విసభ్య ధర్మాసనం పిటిషనర్లకు తెలిపింది.

✓ న్యాయమూర్తి ఎస్‌కె కౌల్ నాయకత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల విడాకుల గురించి కీలక వ్యాఖ్యలతో రూలింగ్ వెలువరించింది.

ఇక కలిసి ఉండటం కుదరదనుకునే దశలో, విడిపోవడం తప్ప మరో దారిలేదని నిర్ధారణకు వచ్చిన దశలో వివాహం రద్దు ఒక్కటే సవ్యమైన పరిష్కారం అవుతుందని తెలిపింది. పరస్పర సమ్మతి నమ్మకం కీలకం అయిన వివాహాల విషయంలో ఇవి బెడిసికొట్టినప్పుడు ఈ బంధానికి అర్థం లేదని పేర్కొంది.

కుటుంబ న్యాయస్థానాల పరిధితో నిమిత్తం లేకుండా దంపతుల సమ్మతి ఉంటే ఆరు నెలల నిరీక్షణ కాలంతో సంబంధం లేకుండా వెంటనే విడాకులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తనకున్న విశేషాధికారాన్ని రాజ్యాంగంలోని 142(1) పరిధిలో వినియోగించుకోవచ్చునని తెలిపింది.

# జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జగిత్యాలలో జర్నలిస్టుల నిరసన

**జగిత్యాల, మే 19(ప్రజా మంటలు):** హైద్రాబాద్‌లో ఏబిఎన్, హెచ్.ఎం.టి.వి కెమరా మెన్, జర్నలిస్టులపై జరిగిన దాడి అమానుషమని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని జగిత్యాల ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. హైద్రాబాద్ జర్నలిస్టులపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం జగిత్యాల జర్నలిస్టులు స్థానిక తహసిల్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న ఏబిఎన్, హెచ్.ఎం.టివి జర్నలిస్టులపై దాడిచేయడం దారుణమని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని



దాడులు చేసే వారిపై న్యాయస్థానాలు తీవ్రంగా పరిగణిస్తున్న మార్పులు రావడం లేదన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొన్నప్పుడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని శ్రీనివాసరావు అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి వంశీ తోపాటు హెచ్.ఎం.టి.వి ఆనంద్, ఏ. బి.ఎన్ శ్రీనివాస్ తోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# పేదల ముంగిట్లోకి వైద్య సేవలు

### బస్తీ దవాఖానాలతో మంచి ఫలితాలు
### కెసిఆర్ ఆలోచనతోనే ఏర్పాటు
### గోల్నాక డివిజన్‌లో బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి తలసాని శ్రీనివాస్

**హైదరాబాద్,మే19(ప్రజా మంటలు):** బస్తీ దవఖానాలతో పేదల ముంగిటకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బస్తీ దవాఖానా లలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉండటం వలన ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్స్ కు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. పేదలకు వైద్యం అందుబాటులో ఉంచేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని గోల్నాక డివిజన్ సుందర్ నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వైద్యం ఎంతో ఖరీదైందని, పేదలు అధికంగా నివసించే బస్తీలలోనే బస్తీ దవఖాన లను ఏర్పాటు చేస్తుందని వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 350 బస్తీ దవాఖాన ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ జిల్లాకు నూతనంగా 14 బస్తీ దవాఖాన లు మంజూరైనట్లు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వేలాది కోట్ల రూపాయలతో ప్రభుత్వ హాస్పిటల్స్ ను కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా అభివృద్ధి చేసిందని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిటీ స్కాన్,ఎంఆర్ఐ, క్యాత్ ల్యాబ్ వంటి అత్యాధునిక



పరికరాలను సమకూర్చిందని తెలిపారు. నిమ్స్ ఆసుపత్రుల్లో 2 వేల పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎల్బీనగర్ కొని కొత్తపేట, ఎర్రగడ్డ, అల్వాల్ తదితర ప్రాంతాలలో ప్రభుత్వం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తుందని వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలతో రానున్న రోజులలో హైదరాబాద్ మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందబోతుందని చెప్పారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో మంత్రి బీపీచెక్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, కార్పొరేటర్ లావణ్య, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### బస్సును ఓవర్ టేక చేయబోయి లారీని గుద్దిన కారు
### ప్రమాదంలో నలుగురు విద్యార్థులు దుర్మరణం
### ప్రమాదంలో ఇద్దరు అక్కాచెల్లెల్లు మృతి

**హైదరాబాద్,మే19(ప్రజా మంటలు):** నగర శివారు నార్సింగ్‌లో జరిగిన ఓ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు దుర్మరణం చెందారు. వేగంగా వెళుతూ బస్సు ఓవర్ టేక్ చేయబోయి లారీని గగుద్దడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులో ప్రయాణిస్తున్న వారంతా ఇంటర్మీడియట్ విద్యార్థులని తెలుస్తోంది. వారి వయస్సు 20 ఏళ్లలోపు.. మొత్తం 12 మంది స్టూడెంట్స్.. అందరూ ఉండేది కూకట్ పల్లి నిజాంపేట, బాచుపల్లిలోనే.. హాలీడేస్‌లో ఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్ అందరూ కలిసి రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు.. దీంతో 7 సీటర్ కారును తీసుకుని.. అందులో 12 మంది ఎక్కారు.. ప్రసాద్ అనే స్టూడెంట్ డ్రైవ్ చేస్తున్నాడు..కారు స్పీడ్ 100 కిలోమీటర్లపై ఉండగా.. ఓ బస్సును ఓవర్ టేక్ చేయటానికి ప్రయత్నించి.. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్.. అతి వేగంతో లారీ వెనక భాగాన్ని ఢీకొనటంతో.. రైట్ సైడ్ కూర్చున్న నలుగురు స్టూడెంట్స్ చనిపోయారు. ప్రమాదం జరిగిన



వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది. హైదరాబాద్ సిటీ శివార్లలోని నార్సింగ్ దగ్గర జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం తొమ్మిది కుటుంబాల్లో విషాదం నింపింది. యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హర్షిత, అంకిత అనే సొంత అక్కాచెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్, అమృత్ అనే ఇద్దరు స్టూడెంట్స్ సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారికి మెహదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ అనే కుర్రోడు కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పదో తరగతి చదువుతూ మధ్యలోనే మానేశాడు. నార్సింగ్ దగ్గర జరిగిన కారు ప్రమాదంతో నిజాంపేట, బాచుపల్లిలో విషాదం నెలకొంది. అందరూ ఇటీవలే ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.. ఉన్నత చదువుల కోసం ప్రిపేర్ అవుతున్నారు. యాక్సిడెంట్ వార్త తెలిసిన వెంటనే ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది. అంకిత, హర్షిత పేరంట్స్ అయితే షాక్ లో ఉన్నారు. ఒకే రోజు తమ ఇద్దరు పిల్లలు చనిపోవటాన్ని జీర్ణించు కోలేకుండా ఉన్నారు. ఎంజాయ్ చేసి వస్తాం అని చెప్పిన పిల్లలు.. ఇక తిరిగి రాని లోకానికి వెళ్లారనే విషయం తెలిసి కన్నీరుమున్నీరు అవుతున్నారు. చిన్న వయస్సు కావటం.. కారు డ్రైవింగ్ లో అనుభవం లేకపోవటం ఒకటి అయితే.. ఓవర్ స్పీడ్ అనేది యాక్సిడెంట్ కు ప్రధాన కారణంగా పోలీసులు చెబుతున్నారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు.

# సేంద్రీయ ఎరువుకు ప్రాధాన్యం

### వర్మీ కంపోస్టుతో మంచి ఫలితాలు
### సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు

**నిజామాబాద్,మే19(ప్రజా మంటలు):** రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మట్టిలో పోషకాలను పెంచేందుకు కృషిచేయాలని జిల్లా వ్యవసాయా అధికారులు పిలుపునిచ్చారు. రసాయన ఎరువుల వినియోగం పెరిగి భూమికి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అన్నదాతలు ఈ విషయాన్ని గుర్తించి రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. రైతన్నలు మట్టిని కాపాడితే సమాజాన్ని కాపాడినవారు అవుతారన్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోయి పంట నాణ్యత హీనంగా వస్తుందన్నారు. తద్వారా ఆ పంటను స్వీకరించిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు,. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు చేయించుకుని రైతులు తమ పోలాల్లో ఏ పోషకాలు లోపించాయో తెలుసుకోవచ్చన్నారు. అవసరమైనంత మేరకు నత్రజని పోటాష్‌లు, వినియోగించాలన్నారు అంతేకాకుండా భూమి యొక్క బౌతిక రసాయన స్థితిని బట్టి ఆభూమిలో ఏయే పంటలు పండుతాయి అనే విషయాన్ని కూడా తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. అధిక మొత్తంలో రసాయనాలు వాడి భూమిలోని పోషకాలు తగ్గించకుండా భూమిని జాగ్రత్తగా కాపాడు కోవాల్సిన అవసరం రైతులపై ఉందన్నారు. భూసారం తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే తెలుసుకుని వాటిని అవలంబించాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన పంటు పండే అవకాశం ఉందన్నారు. పంటకు కావాల్సిన పోషకాలను భూమి ఇస్తుందని భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్మికంపోస్ట్ సబ్సిడీని వినియోగించు కోవాలన్నారు. ఇదిలావుంటే మండల స్థాయిలో, గ్రామీణ స్థాయిలో కూడా ప్రైవేట్ వ్యక్తులు మట్టి తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను అధికారులను పాటించాల న్నారు. వర్మికంపోస్టు యూనిట్లు కావల్సిన రైతులు దరఖాస్తు చేసు కోవాల్సి ఉంటుంది. ఉద్యాన పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రభుత్వం రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తోంది. ప్రధానంగా ఆకుకూరలు, పండ్లు, కూరగాయల పంటలలో రసాయనాల వాడకం తగ్గించడం ద్వారా ప్రజలకు మేలైన కూరగాయలు అందేలా చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లారు.

దీనికి స్పందించిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగులో కంపోస్టు ఎరువుల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందుగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన రైతులకు రాయితీపై వర్మికంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఉద్యానశాఖ అధికారి తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మత్స్యకారుల్లో పెరిగిన భరోసా

### ఫలితాలు ఇస్తున్న చేపపిల్లల పెంపకం

**హైదరాబాద్,మే19(ప్రజా మంటలు):** ఉమ్మడి పాలనలో తెలంగాణలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి ఎలాంటి కృషి జరగలేదని స్థానిక మత్స్య పారిశ్రామిక సంఘం నేతలు అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా ఉచితంగా చేపపిల్లను అందించడం జరిగిందన్నారు. ఆధునిక పద్ధతిలో చేపలను పెంచేందుకు వీలుగా కేజ్ కల్చర్ సాగును అందుబాటులోకి తీసుకరావడం జరిగిం దన్నారు. జిల్లాలో మున్ముందు చేపల ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతకాలం దళారుల ప్రమేయంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కార్మికుల కుటుంబాలలో తెలంగాణ ప్రభుత్వం భరోసా నింపిందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పేర్కొన్నారు. రాష్ట ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కార్మికులు ఆర్థి కంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

మత్స్య పరిశ్రమకు మరిన్ని నిధులను పెంచుతామని మంత్రి ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే ఇచ్చే బీమా పరిహారం రూ 6లక్షలకు పెంచుతామని చెప్పడం భరోసా కల్పించిందని పేర్కొ న్నారు. మఖ్యమంత్రికి మత్స్యకార్మికులు ఎప్పటికి రుణపడి ఉంటార న్నారు. 50 ఏళ్లపైబడిన కార్మికులకు పింఛన్, పక్కా ఇళ్లు, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య సౌకర్యం కల్పించే విధంగా చూడాలని కోరారు. ఎన్నో వ్యయ ప్రయాలసాలకు ఓర్చి మత్స్యవృత్తిని కాపాడుకుంటూ వస్తున్న కార్మికులకు టీఆర్ఎస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం పట్ల కార్మికుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో బృహత్తరమైన పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వమూ ఎన్నడూ చేయని అభివృద్ధిని సిఎం కెసిఆర్ చేసి చూపుతున్నారని వివరిం చారు. ఒక వైపు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుపేదలకు భూములు, రైతుల పంటలకు రూ.10 వేలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకు లను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనేక సంక్షేమకార్యక్రమాల్లో దళితులకు పెద్దపీట వేస్తూ వారికి సహకారం అందిస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వాల కాలంలో 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అందించాలనే లక్ష్యంతో సబ్సిడీని 80 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

# మరో మోసానికి తెరలేపిన కెసిఆర్

### బీసీలకు లక్ష రుణంపై మండిపడ్డ షర్మిల

**హైదరాబాద్,మే19(ప్రజా మంటలు):** ఓట్ల కోసం లక్ష సాయమంటూ కేసీఆర్ నయా వంచనకు తెరలేపాడని సీఎం కేసీఆర్ పై వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలమండిపడ్డారు. ఇప్పటికే దళితబంధు పేరుతో దళితులను ,గిరిజనబంధు అంటూ ఊరించి గిరిజనులను కేసీఆర్ దగా చేశాడని చెప్పారు. ఇప్పుడు బీసీలను మోసం చేసేందుకు




కేసీఆర్ సిద్ధమయ్యాడని ఆరోపణలు గుప్పించారు. 9 ఏళ్లుగా బీసీలకు కేటాయించిన నిధులను కేసీఆర్ పక్కదారి పట్టించాడని, బీసీలకు 55వేల కోట్ల బ్జడెట్ అని చెప్పడమే కాని రూపాయి ఇచ్చింది లేదన్నారు షర్మిల. స్వయం ఉపాధి రుణాల కోసం 6 లక్షల మంది బీసీ యువత ఎదురుచూస్తుంటే ఒక్కరికి కూడా లోన్ ఇవ్వలేదని చెప్పారు. బీసీ బిడ్డలకు 3 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ కు దిక్కులేదన్నారు. ఐదేండ్ల కింద హామీ ఇచ్చిన బీసీ సబ్ ఎ÷-లాన్ అటకెక్కిందని షర్మిల చెప్పారు. ఇక మంత్రివర్గంలో బీసీలకు తగిన ప్రాధాన్యతే లేదన్నారు షర్మిల. బీసీల కుల గణన అంటూ అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ .. కేసీఆర్ తెర చాటున కేంద్రంతో లాలూచీ పడ్డారని ఆరోపించారు. బీసీ బిడ్డలు బర్లు, గొర్లు కాచుకోవాలె.. చేపలు పట్టుకోవాలె.. కేసీఆర్ కుటుంబం మాత్రం రాజ్యాలు ఏలాల్నా అని షర్మిల ప్రశ్ని?ంచారు. ఇన్నాళ్లు బీసీలంటే చిన్నచూపు చూసిన కేసీఆర్ కు.. అసెంబ్లీ ఎన్నికల్లో 60 లక్షల బీసీ కుటుంబాలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నాయని షర్మిల తెలిపారు.

# ఢిల్లీకి వెళ్లిన బండి సంజయ్

### అగ్రనాయకులను కలిసేందుకే అన్న ప్రచారం

**న్యూఢిల్లీ,మే19(ప్రజా మంటలు):** తెలంగాణ బీజేపీ నేతలు ఒకరి తర్వాత ఒకరు హస్తినబాట పడుతున్నారు. ఇటీవల బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లి రాగా.. ఇప్పుడు తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఢిల్లీకి వెళ్లారు. అయితే బండి సంజయ్ వెళ్లింది పెద్దలను కలిసేందుకు కాదని చికిత్స కోసమే అని సన్నిహితులు చెబుతున్నారు. కాగా... బండి సంజయ్ ఢిల్లీ పర్యటనలో బీజేపీ అగ్రనేతలను కలవనున్నారనేది విశ్వసనీయవర్గాల సమాచారం. ఇటీవల బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీ వెళ్లి అక్కడి జాతీయ నేతలను కలిసొచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు బండి



సంజయ్ ఢిల్లీ పర్యటన బీజేపీలో వర్గాల్లో చర్చనీయాంశంగా నిలిచింది. ఈటెల ఢిల్లీ వెళితే తప్పేముందని కూడా బండి వ్యాఖ్యాని ంచారు. కాగా.. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ అధిష్టానం అప్రమత్తమైంది. ఇప్పటికే కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఓటమి ప్రభావం తెలంగాణపై పడింది. ఈ క్రమంలో తెలంగాణపై బీజేపీ అధిష్టానం దృష్టిసారించింది. బీజేపీలోకి వచ్చేవారిపైన మరింత ఫోకస్ పెట్టింది. ఈ సమయంలో బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరికలపై ఢిల్లీ పెద్దలతో మంతనాలు జరిపినట్లు సమాచారం. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటిని ఇప్పటికే బీజేపీలోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే. అయితే కర్ణాటక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో వారిరువు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనే సస్పెన్స్ కొనసాగుతోంది. జూన్ రెండు తర్వాత ఈ ఇద్దరు ముఖ్యనేతలు తమ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలాగైనా వీరిని బీజేపీలోకి చేర్చుకోవాలని యోచనలో తెలంగాణ బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో మొన్న ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లగా.. ఇప్పుడు తాజాగా బండి సంజయ్ కూడా హస్తినకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరికలపైనే జాతీయ పెద్దలతో బండి సంజయ్ భేటీ అవుతారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది.

# తెలంగాణలో కొనసాగుతున్న ఎండల దాడి

### అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,మే19(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రం మొత్తం నిప్పుల కొలిమిలా మారింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వరుసగా ఎనిమిదో రోజు 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. భారీ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో.. జనాలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. కరీంనగర్ జిల్లాలోని వీణవంక, నల్లగొండ



జిల్లాలోని దామరచర్లలో 45.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. నిర్మల్ జిల్లా కడెం పెద్దూరులో 45.1 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా జన్నారంలో 44.9, సూర్యాపేట జిల్లా మోతెలో 44.8, గరిడేపల్లిలో 44.8, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 44.5, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రాంగిలో 44.5, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 44.5, పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 44.5, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 44.5, కుమ్రం భీం జిల్లా కెరిమెరిలో 44.4, నిజామాబాద్ జిల్లా భోధన్‌లో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. హైదరాబాద్ నగరంలో ఖైరతాబాద్‌లో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాప్రాలో 41.3, ఉప్పల్‌లో 41.2, చార్మినార్‌లో 41.1, కుత్బుల్లాపూర్‌లో 40.9, నాంపల్లిలో 40.7, సరూర్‌నగర్‌లో 40.5, కూకట్‌పల్లిలో 40.4, హిమాయత్ నగర్‌లో 40.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.



## పొలాస లలిత మాత ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

జగిత్యాల మే 19 (ప్రజామంటలు): లలితా మాతా సహస్రనామ పఠనంతో అమ్మవారిని అర్చిస్తే అబీష్టసిద్ధి కలుగుతుందని పొలాసలో కొలువైన 108 శ్రీ చక్రసహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితమాత అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీ లలితాసహస్ర నామ స్తోత్ర పారాయణం స్వరూప ఆధ్వర్యంలో భక్తులు, సుహాసినిలు భక్తి శ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన గావించారు. మహిళలు శ్రీచక్రాలకు కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ.... అమ్మ కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని వేడు కున్నారు. అమ్మవారిని ఏ రూపంలో పూజించినా లలితా సహస్రనామ పారాయణం చేయడం వల్ల అపారమయిన ప్రయోజనాలు కలుగుతా యని చెప్పారు. నిత్యం లలితా సహస్రనామ పారాయణం చేస్తూ అమ్మవారిని పూజిస్తే కార్యాసిద్ధి కలుగుతుందని పేర్కొన్నారు. మణిధ్వీప వర్ణన చేయడం వల్ల అంతా మంచే జరుగుతుందని స్వరూప అన్నారు. కార్యక్రమానంతరం హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పాంపట్టి రవీందర్, మార కైలాసం, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,విజ్ఞన్ రవీందర్ రావు, వేముల కేశవ రెడ్డి, చెల్లం సత్తయ్య, సుహాసిని, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, వుటూరి కళ్యాణి, పెద్ది అర్చన, లక్ష్మీ, సుజాత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇండ్ల సిద్ధేశ్వర్ శ్రీలత పెళ్లి రోజు, అద్వితీ పుట్టినరోజు అన్నదానం

జనగామ మే 17 (ప్రజామంటలు): ఇండ్ల సిద్ధేశ్వర్ శ్రీలత పెళ్లి రోజు, అలాగే కూతురు అద్వితీ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని వర్ధన్ అనాధాశ్రమంలో అన్న దానం, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా నీల వేణు, సుష్మ మాట్లాడుతూ చిన్నారులకు అన్నదానం చేయడం చాలా తృప్తిగా ఉందన్నారు. చేరదీసిన ఆశ్రమ నిర్వా హకులకు అభినందనలు



తెలిపారు. సేవ చేసేందుకు ప్రేరణ కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్ సంస్థ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, రంజిత్, జోగు ఉదయ్,శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, సాయి మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలను చంపడం నేరం, వాటికి బర్త్ కంట్రోల్ చేస్తాం

**చీఫ్ విప్ వినయ్‌భాస్కర్**

**బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ఎక్స్ గ్రేషియా**

హనుమకొండ మే 19 (ప్రజామంటలు): కాజీపేటలో చోటు అనే ఎనిమిదేళ్ల బాలుడిని కుక్కలు దాడి చేసి చంపేసిన విషయం తెలుసుకున్న



ఆయన బాధిత కుటుంబాన్ని మేయర్ గుండు సుధారాణితో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటిం చారు. చోటు కుటుంబం యూపిలోని స్వగ్రామానికి చేరుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కుక్కల స్వైర విహారంపై చీఫ్ విప్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క డివిజన్లలో 200 వరకు కుక్కలు ఉన్నాయని అన్నారు. కుక్కలను చంపడం నేరం. వాటి బర్త్ కంట్రోల్‌కు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో పట్టణంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. కుక్కల కోసం ఒక కేర్ సెంటర్ ఏర్పాటు చేసి, వాటికి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కుక్కల దాడుల నివారణ కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేక టీమ్ ను రప్పిస్తామన్నారు.

## నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నాక్) ఉచిత శిక్షణ కేంద్రాలు ప్రారంభం

సైదాపూర్ మే 19 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఉచిత శిక్షణను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. భవన నిర్మాణ కార్మికులు 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ రంగ సంఘం సంక్షేమ మండలి కరీంనగర్ సౌజన్యంతో వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న కార్మికులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ కరీంనగర్ పి. అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైదాపూర్ మండల కేంద్రంలోని సైదాపూర్ గ్రామపంచాయతీ నందు బిసి హాస్టల్లో ఇట్టి శిక్షణ తరగతులు నిర్వహించ బడునని, శిక్షణ ఎలక్ట్రికల్, పెయింటింగ్, డెకరేషన్, టైలరింగ్ శిక్షణ సమయంలో భోజన సదుపాయం వసతి తోపాటు స్థాయి స్టైపండ్ ఇవ్వబడునని తెలిపారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రాగలరని తెలిపారు.

# భూగర్భ జలాల పెంపు అనుసరిస్తున్న పథకాల అమలు

**నీటి వనరులను సందర్శిస్తున్న కేంద్ర బృందం**




జనగామ మే 19 (ప్రజామంటలు): జనగామ జిల్లా లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, నోడల్ అధికారి (జాయింట్ సెక్రెటరీ) మాణిక్ రాజ్, ఇద్దరూ సభ్యులతో కూడిన బృందం శుక్రవారం జిల్లాలో పర్యటించారు. జిల్లాలో నీటి వనరుల పెంపుదల ఆవశ్యకత కుంటలు, చెరువులు, చెక్ డ్యాములు, ప్రభుత్వ భవనాలలో వర్షపు నీటిని ఇంకుడు గుంతలకి మళ్లించడం , సామాజిక ఇంకుడు గుంతలు, అమృత్ సరోవర పథకం అమలు తీరును, నీటి ఆధారిత వ్యవసాయం, ఉద్యానవన, డ్రిప్ ఇరిగేషన్, వాటర్ మేనేజ్మెంట్ సిస్టం లను పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు వచ్చిన కేంద్ర బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బొకే తో స్వాగతం పలికారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత విభాగాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫారెస్ట్ వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఉద్యానవన శాఖ, ఇరిగేషన్, అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించి నీటి వనరుల పెంపుదల తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాణిక్ రాజు, మాట్లాడుతూ జిల్లాలో వాటర్ సంబంధిత వనరులను సమృద్ధిగా ఉపయోగించుకోవాలని గ్రౌండ్ వాటర్ ను పెంపొందించుకునేందుకు రూపొందించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు తద్వారా గ్రౌండ్ వాటర్ పెరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షపు నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి బచ్చన్నపేట మండలం మానసపల్లి కాశీంపల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటవీ శాఖ ద్వారా చేపడుతున్న వాటర్ మేనేజ్మెంట్ సిస్టం లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారిని లత, ఏపీ డి నూరుద్దీన్, సంబంధిత విభాగాల అధికారులు ఉన్నారు.


# జనగామ నియోజకవర్గం ఏర్పడిన నుండి స్థానికేతరులే ఎమ్మెల్యేలు

**ఈసారైనా స్థానికులకు అవకాశం దక్కేనా?**

జనగామ మే 19 (ప్రజామంటలు): జనగామ నియోజకవర్గం ఎర్పడిన నుండి గత సార్వత్రిక ఎన్నికల వరకు గెలుపొందిన ఎమ్మెల్యేలు అందరు కూడా స్థానికేతరులే కావడం గమనార్హం. ఈసారైనా స్థానికులకు అవకాశం దక్కేనా అనే చర్చ కొనసాగుతుంది. 1952 నుండి 2018 వరకు జరిగిన శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేల వివరాలు పరిశీలిస్తే విషయం స్పష్టంగా అవగతమౌతుంది. హైద్రాబాద్ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో జనగామ నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు స్థానికేతులనే అభ్యర్థులుగా ప్రకటించి ఎన్నికల బరిలో నిలుపుతున్నారు. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్), తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ 9, పిడిఫ్ 1, సిపిఐ 1, సిపిఎం 2, తెలుగు దేశం 1, టిఆర్ఎస్ 2 సార్లు గెలుచుకున్నాయి.

పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ నుండి సయ్యద్ అక్తర్ హుస్సేన్ (హైద్రాబాద్), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున గంగసాని గోపాల్ రెడ్డి, (గబ్బెట), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి గోక రామలింగం (స్టేషన్ ఘన్‌పూర్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి మహ్మద్ కమాలోద్దిన్ అహ్మద్ (లద్నూర్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున




కాసాని నారాయణ (దేవరుప్పుల),ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఇందిర), నుండి కోడూరు వరదా రెడ్డి(ఈరవెన్ను), తెలుగుదేశం పార్టీ నుండి రొండ్ల లక్ష్మారెడ్డి (మోటకొండూర్), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) నుండి ఎసిరెడ్డి నర్సింహరెడ్డి (గుండ్లగూడెం), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి పొన్నాల లక్ష్మయ్య (ఖిలాషాపూర్), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) తరపున చారగొండ రాజారెడ్డి (చేర్యాల), తెలంగాణ రాష్ట్ర సమితి నుండి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి (పున్నెల్) గ్రామాలకు చెందినవారు జనగామ ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. నియోజకవర్గం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు స్థానికులు ఎమ్మెల్యేలు కాకపోవడంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఆశించిన అభివృద్ధి జరగలేదనే అభిప్రాయం ప్రజల్లో ప్రజల్లో నాటుకుపోయింది. మార్పు, చైతన్యం, పోరాటాలకు కేంద్ర బిందువైన జనగామ నుండి రాజకీయ పార్టీలు స్థానికంగా నాయకులను తయారు చేయకపోవడం, అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రధానమైన లోటుగా కనిపిస్తుంది. స్థానిక నాయకత్వం లేకపోవడం నియోజకవర్గ అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఈ మధ్యకాలంలో రానున్న సార్వత్రిక ఎన్నికలల్లో ఆయా రాజకీయ పార్టీ స్థానికులనే అభ్యర్థులు ప్రకటించాలని యువకులు, ప్రజలు కోరుకుంటున్నారు. చరిత్ర కలిగిన జనగామ నుండి ఈ ఎన్నికలలో స్థానికులను అభ్యర్థిగా ప్రకటించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మంతెన మణి కుమార్ కోరారు. ఈసారి స్థానికులనే ఎన్నుకోవాలని యువ నాయకులు మహిపాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వీధి కుక్కల బారిన పడి పోతున్న చిన్నారుల ప్రాణాలు

**ప్రభుత్వానికి పట్టింపు లేదా?!**

**వరుస సంఘటనలు జరుగుతున్నా స్పృహ లేని యంత్రాంగం, నాయకులు**

**ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం**

హనుమకొండ మే 19 (ప్రజామంటలు): కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను పీక్క తింటోందని, పిచ్చి పట్టిన వీధి కుక్కలు పసిపిల్లలను, ప్రజలను పీక్క తింటున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. జిడబ్ల్యుఎమ్ సి లో పాలన కుక్కలు చింపిన విస్తారిలా తయారైందన్నారు. మొన్న హనుమకొండ కుమార్ పల్లి లో 30 మందిని కుక్క కరిసినప్పుడే.. బల్దియా వీధి ( పిచ్చి) కుక్కల తీవ్రతను పట్టించుకొని వుంటే ఈరోజు ఆ బాలుడు ప్రాణాలు కోల్పోయేవాడు కాదు కదా అని ఉద్వేగంతో అన్నారు. ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇది వీధి కుక్కలు చేసిన హత్య కాదు, పుర పాలక వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న వీధి కుక్కలను ఏ మాత్రం పట్టించుకోని పాలకులు, సంబంధిత అధికారులు చేసిన హత్య అన్నారు. ఇది ముమ్మాటికి బల్దియా మేయర్ చేసిన హత్యే నన్నారు. ఒక అసమర్థమైన మేయర్ ఉంటే పుర పాలన పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు.

**వరుస ఘటనలు జరుగుతున్న కనీస చర్యలు చేపట్టడం యంత్రాంగం**


అక్కడ హైదరాబాద్ లో, ఇక్కడ వరంగల్ అదే పరిస్థితి నెలకొందని అన్నారు. జిల్లాలో వరుస ఘటనలు జరుగుతున్న కనీస చర్యలు చేపట్టడం లో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు బయటకి వచ్చి ఆడుకునే పరిస్థితి లేకుండా పోయిందని తల్లిదండ్రులు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంటే నగరంలో వీదికుక్కలను నియంత్రించే దిశగా ఏ ఒక్క చర్యలు చర్యలూ చేపట్టలేని అసమర్థమైన పాలన చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం, పాలనను గాలికి వదిలేసిన అధికారులు, మేయర్ పాలక వర్గమే ఈ అనర్థాలకు పరోక్షంగా కారణం అన్నారు. వీధి కుక్కలకు నియంత్రించలేని, చాతకాని ప్రభుత్వం ఇక రాష్ట్రం ఏం



నడిపిస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలు ఇక ముందు జరగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, నగర ప్రజలకు మేయర్ తక్షణమే భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గవర్నర్ కోట ఎం.ఎల్.సి.కై ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ్‌ల గట్టిపట్టు

జనగామ మే 19 (ప్రజామంటలు): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు గవర్నర్ కోట ఎం. ఎల్. సి. గౌడ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కె టి ఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, వి. శ్రీనివాస్ గౌడ్ లను ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాలు, మేధావులు, యువజన, విద్యార్థి, గీతన్నలు బలంగా కోరుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్‌లో బలమైన సామాజిక వర్గమైన గౌడులకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేక ఈ ప్రాంత గౌడ సమస్యలను పట్టించుకున్న నాదుడు లేకుండ పోయారని ఆందోళన చెందుతున్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఉమ్మడి వరంగల్ గౌడ్లకు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఎలాంటి చట్ట సభల్లో రాజకీయ అవకాశాలు అధికార పార్టీ నుండి రాలేదు. ముఖ్యంగా చారిత్రాత్మకంగా ఎంతో చైతన్యం ప్రదర్శించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, బత్తిని మొగిలయ్య , బుద్ర రాములు లాంటి మహనీయుల మెండుగా పుట్టిన ఈ ప్రాంత గౌడ సామజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం పైన గౌడ సామాజిక వర్గం నిరుత్సాహంగా ఉన్నారు. ఒకనాడు తెలంగాణ స్వయం పాలన కోసం 350 సంవత్సరాల క్రితం సబ్బండ వర్గాలను చేరదీసి తాటికొండ, ఖిలాషాపురం నుండి గోల్కొండ కోట వరకు దండుకట్టి గోల్కొండ కోట జయించిన పాపన్న గౌడ్ వారసత్వానికి నేడు సరైన రాజకీయ ప్రాతినిధ్యం అందలేదని గౌడ్లు ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొంతమేర రాజకీయ ప్రాతినిధ్యం మాచర్ల జగన్నాథం, ఆరేళ్ల బుచ్చయ్య, నాగపురి రాజలింగం, గండు సావిత్రమ్మ మొదలైన వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉండే నేడు స్వరాష్ట్రంలో కనీస రాజకీయ ప్రాధాన్యత లేకపోవడంపై ఈ ప్రాంత యువత పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గత ముప్పైఏళు _గా వివిధ రాజకీయ పార్టీల నుండి గౌడ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంవి రమణ గౌడ్, ప్రస్తుతం బిఆర్యస్ పార్టీ రాష్ట్ర నాయకులుగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉన్న అంబాల నారాయణ గౌడ్, గౌడ ఉద్యమంలో రాష్ట్ర నాయకులుగా చురుకైన పాత్రలో ఉన్న అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్, మాజి ఎం.ఎల్.ఏ. నాగపురి రాజలింగం గౌడ్ కుమారుడు కిరణ్ గౌడ్, గోప రాష్ట్ర నాయకులు టివి 9 సీనియర్ రిపోర్టర్ దొంతు రమేశ్ గౌడ్, బి.సి. నాయకునిగా ప్రాచుర్యం పొందిన వడ్లకొండ వేణు గోపాల్, పెద్ది వెంకట నారాయణ గౌడ్, ఇంకా 2001 నుండి టి.జె.ఎఫ్. ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా, ఉద్యమ కాలంలో జనగామ డివిజన్ జె. ఏ.సి. కన్వీనర్ గా గ్రామగ్రామాన ఉద్యమాన్ని బలోపేతం చేసి దీక్షా శిబిరం నిరాఘాటంగా తెలంగాణా సిద్ధించే వరకు సారథ్యం వహించి అటు ఉస్మానియా యూనివర్సిటీ ఇటు కాకతీయ యునివర్సిటీ ఉద్యమకారులకు మధ్య వేదికగా శిబిరాన్ని నిర్వహించి, జనగామ ఎం.ఎల్. ఏ. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి విజయంలో ప్రధాన భూమిక పోషించిన వారిలో ఒకరైన కన్న పరశురాములు గౌడ్ సామాజికంగా కూడా గుర్తింపు గల వ్యక్తిగానే కాకుండా లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవా రంగంలోనూ మంచి పేరు గడించి ప్రముఖంగా ఉన్నా సరైన రాజకీయ అవకాశాలు రావడం లేదన్న వాదన ఉమ్మడి గౌడ సామాజిక వర్గంలో గట్టిగా వినిపిస్తోంది. రానున్న గవర్నర్ కోట ఎం.ఎల్.సి. ప్రాతినిధ్యం ఉమ్మడి వరంగల్ గౌడ సామాజిక వర్గానికి ఇవ్వాలని చాల బలంగా వరంగల్ గౌడ సామాజిక వర్గం కోరుకుంటున్నారు. అందుకోసం మంత్రులను కలిసే కార్యచరణకు సిద్ధమైతున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ కుటుంబ బలగం, సర్ధార్ సర్వాయి పాపన్న వారసులు ప్రకటించారు.

# సుందరయ్య జీవితం నేటి భావితరాలకు ఆదర్శం

జనగామ మే 19 (ప్రజామంటలు): సిపిఎం ఉద్యమ నిర్మాత ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ.... కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 17 ఏళ్ల వయసులోనే భారత స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని పాల్గొని ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర అనంతరం దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నిర్మించే దాంట్లో పుచ్చలపల్లి సుందరయ్య ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచ విజేందర్, పి. ఉపేందర్, బోడ నరేందర్, భూక్య చందునాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్య వెంకట పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలిత చీర రజిత, ఎండి గౌసియా, ఎర్ర రజిత, పొన్నాల ఉమా, మునిపట్ల జయ, అబ్రహం లింకన్, వెలిశెట్టి కృష్ణ, భూనాద్రి, వెంకటేష్, మునిపట్ల వెంకటేష్, భవాని కర్ణ,




కుమ్మగాని మనీ, కొలిపాక వెంకటలక్ష్మి, ఇనుముల జ్యోతి, ఎండి నాజియా, భాగ్య నాగమణి సంతోష యాదగిరి రేణుక కవిత కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**కోరుట్ల టౌన్ మే 20 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు క్రమ బద్దీకరిస్తూ క్యాబినెట్ సమావేశములో నిర్ణయం తీసుకున్నందుకు సంతోషిస్తూ ఈరోజు కెసిఆర్ చిత్రపటానికి తహశీల్దార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏ ల కోరుట్ల డివిజన్ అధ్యక్షులు జి. గంగాధర్ మాట్లాడుతూ.... తమను క్రమబద్దీకరిస్తూ నిర్ణయం తీసుకొన్నందుకు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్. వీరయ్య మరియు కోరుట్ల మండల విఆర్ఏ లు పాల్గొన్నారు.

## పిట్టల రవీందర్‌ను అభినందించిన మంత్రి

**హైదరాబాద్ మే 19 (ప్రజామంటలు):** రాష్ట్ర మత్స్యకార సహకార సొసైటీల సమాఖ్య చైర్మన్ పిట్టల రవీందర్ కు రాష్ట్ర ఎస్సి అభివృద్ధి



సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందనలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో పిట్టల రవీందర్ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శాలువా కప్పి మంత్రి కొప్పుల ఈశ్వర్ సత్కరించారు.

## పాత్రికేయుడు ఖాజీ నజీర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్

**కోరుట్ల మే 19 (ప్రజామంటలు):** గత మూడు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు ఖాజీ నజీర్ ఉద్దీన్ కుటుంబ సభ్యులను కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్



తోకలసి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జగిత్యాల జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతిని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహ్మద్ సాజీద్ అలీ, సీనియర్ పాత్రికేయులు మహ్మద్ ముబీన్ , ఫెరోజ్, సలావోద్దిన్, ముక్రం, అబ్దుల్ ఖాదర్, నజ్జు,తదితరులు ఉన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రాజేష్

**మెట్‌పల్లి మే 19 (ప్రజామంటలు):** పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న



నర్సయ్య అను వ్యక్తికి చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ – ఉదయ్ కుమార్ గారిని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ ఎంప్లాయ్ రాజేష్ కి సమాచారం తెలుపగా రాజేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రాజేష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, యూత్ సభ్యులు, పేషెంట్ కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

## బస్వాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ట

### సామజిక సేవకురాలు మంజుల రెడ్డి రూ. 50,000 అందజేత

**చిగురుమామిడి మే 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో త్వరలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గ్రామానికి విచ్చేసి గ్రామస్తులతో కలిసి



బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం గూర్చి వివరాలు తెలుసుకున్నారు. మంజులరెడ్డి బస్వాపూర్ గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ట పండుగలో భాగంగా తన వంతుగా 50,000 రూపాయలు గ్రామ పాలకవర్గానికి, గ్రామస్తులు కు అందచేశారు.. సహాయం అడిగిన వెంటనే స్పందించి, పండుగ కి తన వంతుగా సహాయం అందించిన మంజులరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.. మంజులరెడ్డి మాట్లాడుతూ.... బొడ్రాయి ప్రతిష్ట పండుగ గ్రామస్తులు ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ అవకాశం కల్పించిన గ్రామస్తులకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పాలక వర్గం, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, యువత, మంజులక్క యువసేన సభ్యులు తదితరులున్నారు.

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి : జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి మే 19 (ప్రజామంటలు):** వెంకట్రావు పేట, మేడిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించడం జరిగింది. జువ్వాడి కృష్ణారావు రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

రైతులు తమ ఆవేదనను జువ్వాడి కృష్ణారావుకు



తెలియజేయడం జరిగింది. జువ్వాడి కృష్ణా రావు మాట్లా డుతూ.... రైతులు ఎంతో కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను అమ్మడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే త్వరిత గతిన కొనుగోళ్ళు చేపట్టక పోవడం, ఒక క్వింటాలుకి వడ్లు మూడు నుంచి ఐదు కిలోల అధిక తూకం వేయడం, అధిక తూకం తర్వాత కూడా మళ్లీ కటింగ్ చేయడం, కొనుగోళ్ళకు తగ్గట్లు సమయానుసారంగా లారీలు వచ్చేలా చర్యలు లేకపోవడం ఇలా నానా రకాలుగా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. అని వీటన్నింటికీ పరిష్కారం త్వరిత గతిన చూపుతూ ఆమోద యోగ్యమైన రీతిలో కొనుగోళ్లు కొనసాగించాలని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల పక్షాన నిలబడి జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ కోమిరెడ్డి లింగా రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అందె మారుతి బాపూజీ,చాకలి రాజన్న, గోపనవెని శేఖర్, ఏనుగు రాజేందర్, నూతుల రవీందర్ రెడ్డి, నూతుల జీవన్ రెడ్డి, లింగా రెడ్డి, పిసుల నారాయణ, పంచాయితీ ప్రసాద్, ఏలేటి రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన వరి ధాన్యం కొనుగోళ్లు

### - కొమిరెడ్డి కరంచంద్



**మెట్‌పల్లి మే 19 (ప్రజామంటలు):** ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా నత్తనడకనే వరి ధాన్యం కొనుగోళు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం అన్నదాతకు శాపంగా పరిణమించిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నేడు హైదరాబాద్ నుండి ఫోన్ ద్వారా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తూకాలు మందకొడిగా నడుస్తున్నాయని, సెంటర్లలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో మిల్లర్ల దోపిడికి తెరలేచిందని ఆరోపించారు. తప్ప, తాలు పేరిట జరుగుతున్న మోసాలపై రైతులు గగ్గోలు పెట్టిన పాలకులకు చీమ కుట్టినట్టు లేకపోవడం విస్మయం కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు తప్పా తాలు పేరిట పరిమితికి మించి కటింగ్ చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడంపై ప్రభుత్వానికి రైతులపై ఏ పాటి గౌరవం ఉందో తేలిపోయిందని అన్నారు.

ప్రతి సీజన్లో తప్ప తాలూ పేరిట మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేయడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిపోయిందని ధ్వజ మెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యం కొనుగోళ్లు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### కరీంనగర్ జిల్లా పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సన్ షైన్ హాస్పిటల్, కరీంనగర్ వారిచే

## రేపటి నుంచి ఉచిత గుండె మరియు ఆర్తో వైద్య శిబిరం

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బంది, హెూం గార్డ్స్ మరియు వారి కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఐఎంఏ (ఇండియన్ మెడికల్ కౌన్సిల్) వారి, సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో కరీంనగర్ సన్ షైన్ హాస్పిటల్ లో రేపటి నుంచి ఉచిత గుండె మరియు ఆర్తో వైద్య శిబిరం



నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని అధికారులు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బంది, హెూం గార్డ్సకు ఉచిత గుండె మరియు ఆర్తో వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్న సన్ షైన్ హాస్పిటల్ హాస్పిటల్ యాజమాన్యనికి, ఐఎంఏ (ఇండియన్ మెడికల్ కౌన్సిల్) వారికి ఎస్పీ కృతజ్ఞతలు అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్, పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.

## భగవన్నామ స్మరణే మనస్సు శాంతికి మార్గం

**వారణాసి మే19(ప్రజా మంటలు):** భగవన్నామ స్మరణే మనసు శాంతికి మార్గమని శ్రీ శ్రీ శ్రీ అమృతానంద సరస్వతి స్వామి అన్నారు మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి 17వ వార్షికోత్సవ వేడుకలు వారణాసిలోని మార్వాడి యువక సంఘ భవనంలో నిర్వహిస్తుండగా స్వామి వారు విచ్చేసి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ బాషణం చేశారు. నిర్వాహకులు స్వామి వారికి వేద మంత్ర పఠనముతో ఘన స్వాగతం పలికారు.భక్తులు ఆసాంతం స్వామి వారి బాషణం ఆలకించి తన్మయులైనారు. అనంతరం స్వామి వారి చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు.



## 31న కరీంనగర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**తిరుపతి మే 19 (ప్రజామంటలు):** టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డితో తెలంగాణ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష్యుడు, టీటీడీ స్థానిక సలహా మండలి అధ్యక్ష్యులు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనుంది. మే 31వ తేదీ భూమి పూజ కార్యక్రమం కోసం ఆ రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర



ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష్యులు బోయినపల్లి వినోద్ కుమార్, హైదరాబాద్ టీటీడీ స్థానిక సలహామండలి అధ్యక్ష్యులు భాస్కర్ రావు శుక్రవారం టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి ధర్మారెడ్డి తో సమావేశమయ్యారు.

ఆలయ నిర్మాణానికి టీటీడీ కి 10 ఎకరాల భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల గురించి వారు వివరించారు. కరీంనగర్ ప్రజలకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండేలా టీటీడీ చక్కగా ఆలయాన్ని నిర్మించాలని వారు కోరారు.

భూమి పూజకు ముందుగా మే 22వ తేదీ టీటీడీ అర్చకులు భూకర్షణం కార్యక్రమం నిర్వహిస్తారని ఈవో తెలియజేశారు.

(గర్భాలయ స్థలాన్ని నాగలితో దున్నుతారు. అక్కడ నవ ధాన్యాలు చల్లుతారు. ధాన్యాలు మొలకెత్తిన తరువాత గోవులకు ఆహారంగా వినియోగిస్తారు. ఆ తరువాత చదును చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. దీన్నే భూకర్షణం అంటారు)

31వ తేదీ భూమి పూజ ముగిశాక అదే ప్రాంగణంలో సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తామని మంత్రి చెప్పారు.

జేఈవో లు శ్రీమతి సదా భార్గవి, శ్రీ వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ శ్రీనాగేశ్వర రావు, ఈఈ శ్రీ నరసింహమూర్తి, ఆగమ సలహాదారు శ్రీ మోహన రంగాచార్యులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భీమదేవరపల్లి మే 19 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. 12 మంది లబ్ధిదారులకు 3 లక్షల 71 వేల రూపాయల చెక్కులను ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పిటిసి వంగ రవి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, సర్పంచులు మాడుగుల కొమురయ్య, యామ వెంకట రాములు, ఎంపిటిసిలు కొత్తకొండ లలిత నాగరాజు, సాతూరి రమాదేవి, నాయకులు శనిగరపు సదానందం, రచ్చ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణకు 181 హెల్ప్ లైన్

### జిల్లా మహిళా సఖి కేసు వర్కర్ శారద

**జగిత్యాల మే 19 (ప్రజా మంటలు):** మహిళలకు అండగా ఉంటూ, వారి రక్షణకు 181 హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు సఖి సెంటర్ కేసు వర్కర్ శారద అన్నారు. జగిత్యాల



రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు 181 హెల్ప్ లైన్ నెంబర్ అవశ్యకత, సఖి సెంటర్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలను కూలీలకు ఆమె వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.....

ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలుస్తూ, సఖి సెంటర్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నమన్నారు. గృహ హింస, వరకట్నం వేదింపులు, పని చేసే చోట మహిళలకు వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అక్రమ రవాణా, అమ్మకం నివారణ లో సఖి సెంటర్ పక్షాన నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింస ఆపేందుకే సఖి సెంటర్ ఆధ్వర్యంలో పల్లె పల్లెనా వాడ వాడల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తు, మహిళలు, బాలికల్లో అవగాహనా కల్పిస్తున్నామన్నారు. మహిళా రక్షణకు ఏర్పాటు చేసిన 181 నెంబర్ ను ఆపద సమయాల్లో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల గంగాధర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### నిందితుని వద్ద నుండి 201 కిలోల డ్రై గంజాయి స్వాధీనం

**హనుమకొండ మే 19 (ప్రజామంటలు):** జిల్లాలో గంజాయి



అమ్మకాలు, వినియోగం గురించి విశ్వసనీయ సమాచారం మేరకు ఇంతేజార్‌గంజ్ పోలీసులతో కలిసి కమిషనర్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది వరంగల్ బస్టాండ్ సమీపంలో గంజాయి విక్రయాలు వినియోగంలో పాల్గొంటున్న అమన్ హజీజ్‌ను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలసులు పట్టుకున్నారు. ఇతను ఎల్.బీ. నగర్ జియా మసీదు కు చెందిన అమన్ హజీజ్ గా గుర్తించారు.

అతని వద్ద నుండి 201 కిలోల డ్రై గంజాయి, ఒక మొబైల్ ఫోన్, టి ఎస్ 03 ఎఫ్. బీ 5729 నంబర్ గల మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది నుంచి గంజాయి విక్రయాలు, సేవించడం అలవాటు చేసుకున్నాడని, ఆ తర్వాత వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి చిన్న , చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసి పేదలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడించాడు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఏసీపీ డా. ఎం. జితేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీనివాస్ రావు , కె. జనార్దన్ రెడ్డి, ఎస్ఐలు ఎండి. నిస్సార్ పాషా, వి. లవన్ కుమార్, బి. శరత్, టాస్క్ ఫోర్స్ బృందం ఉన్నారు.

## నేడు చింతల్‌లో ఉచిత మెగా వైద్య శిభిరం

**సికింద్రాబాద్ మే 19 (ప్రజామంటలు):** చింతల్‌లోని భగత్ సింగ్ నగర్ ఈనెల 20 శనివారం ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 వరకు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహకారంతో ఉచిత




మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గైనకాలజీ, జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ వైద్య నిపుణులు పేషంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను కూడ ఇస్తారని వారు పేర్కొన్నారు. చింతల్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## పల్లె దవాఖానకు భూమి పూజ చేసిన
# జడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు

**సైదాపూర్ మే 19 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పల్లె దావకాన భూమి పూజ శుక్రవారం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి వెన్నంపల్లి ఆరేపల్లి లస్మన్నపల్లి వెన్నంపల్లి మూడు పల్లెలకు సంబంధించిన పల్లె దావకాన జడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సైదాపూర్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, వెన్నంపల్లి సర్పంచ్ పద్మ రవీందర్ రెడ్డి, ఆరేపల్లి సర్పంచ్ ఆవునూరి పాపయ్య, లస్మన్నపల్లి సర్పంచ్ రాములు, వెన్నంపల్లి సొసైటీ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, ఉమ్మడి గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజలు జరగలేదు

### ఆ వ్యక్తి ఒక మానసిక రోగి : టౌన్ ఇన్స్పెక్టర్

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):** జగిత్యాలలో క్షుద్ర పూజలు అని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యము ఇట్టి విషయం గురించి విచారించగా పట్టణంలోని మహాలక్ష్మి నగర్ కు చెందిన పసుపులేటి సాయికృష్ణ 23 సంవత్సరాలు అని వ్యక్తి గత 6 నెలలుగా మానసికంగా సరిగా లేనందున తన వింత చేష్టలతో ప్రజలందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అదే క్రమంలో నిన్న రాత్రి కూడా సాయికృష్ణ అర్ధరాత్రి ఇంట్లో నుండి బయటకు వచ్చి మోతే రోడ్డులోని స్మశాన వాటిక వద్దకు వెళ్లి తన వింత చేష్టలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు తప్ప క్షుద్ర పూజలు జరగలేదు. ఇట్టి విషయమై సాయికృష్ణ యొక్క తల్లి అయిన ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని మీద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అతన్ని కోర్టులో హాజరు పరిచి తదనంతరం హైదరాబాదులోని మానసిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం పంపిస్తాము. కావున ప్రజలు ఇట్టి విషయం గురించి భయభ్రాంతులకు గురికావద్దని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# మండే ఎండలు

(కవిత)

మండుతున్నవి ఎండలు
కురుస్తున్నవి నిప్పులు
ఎగుస్తున్నవి ఎండ సెగలు
వీస్తున్నవి వేడి గాలులు

బయటికంటేనే భయం భయం
భావురుమంటున్నరు జనం నిజం
రోహిణన్న రాకపోయే
రోల్లేమో పగలబట్టె
పగలేమో పొగలుకక్కే
రోడ్లేమో బోసిపోయే
ఎండలు ధరలొక్కటాయే
ముసలి ప్రాణలొదలబట్టే

కాకులన్న కనబడుతలేవు
పిట్టల కిచకిచలులేవు
మూగజీవుల జాడలేదు
ఇంట్ల ఉంటే ఊపిరాడదాయే బయటంతా
సూర్యుని కర్ఫ్యూనాయే
నీడనిచ్చే చోటులేకపాయే
ఈ ఎండలెట్ల మాయమగునో
జనం గోస ఎట్లతీరునో



రచన:
**వీరగోని రమేష్**
**తెలుగు ఉపాధ్యాయులు, జనగామ**

# తమకు డ్యూటీలివ్వకపోతే చావే గతి...

### కోవిడ్-19 పేషంట్ కేర్ సిబ్బంది ఆవేదన
### మంత్రులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం
### కరోనా లో ప్రాణాలు తెగించి పనిచేస్తే, ఇదా ప్రతిఫలం...?

**సికింద్రాబాద్ మే 19 (ప్రజామంటలు):** కరోనా నోడల్ కేంద్రం గాంధీ ఆసుపత్రిలో 2020 సంవత్సరంలో పేషంట్ కేర్ సిబ్బందిగా 244 మందిని ఔట్ సోర్సింగ్ కింద తీసుకున్న

### ప్రాణాలు తెగించి పనిచేస్తే...
### ప్రతిఫలం ఇదేనా.. కేసీఆర్ సారూ..?

ఈ సందర్భంగా పేషంట్ కేర్ సిబ్బంది మీడియాతో మాట్లాడుతూ..కోవిడ్ కాలంలో గాంధీలో తమ ప్రాణాలు తెగించి, పాజిటివ్ పేషంట్లకు సపర్యలు చేశామని, తమలో ఐదుగురు కోవిడ్ సోకి మరణించారని గుర్తుచేశారు. ఏరు



తమను ఇప్పుడు అన్యాయంగా ప్రభుత్వం తొలగించిందని కోవిడ్-19 ఔట్ సోర్సింగ్ పేషంట్ కేర్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 1న తమను నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం తొలగించి, రోడ్డున పడేసిందని వారు పేర్కొన్నారు. రెండు నెలలుగా ఇంటి అద్దెలు చెల్లించలేక, మరో వైపు కుటుంబపోషణ కు అప్పులు చేయాల్సి వస్తుందని వారు కన్నీరు మున్నీరవుతున్నారు. శుక్రవారం గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న భారీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేసిన తొలగించబడిన కోవిడ్ -19 పేషంట్ కేర్ సిబ్బంది , ఆ తర్వాత ముషీరాబాద్-సికింద్రాబాద్ ప్రధాన రహదారిపై అరగంట సేపు రోడ్డుపైనే బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనను విరమింపచేసి, అక్కడి నుంచి సిబ్బందిని వెళ్ళగొట్టారు.

దాటాకా తెప్ప తగలేసినట్లు , కరోనా లో తమ సేవలు ఉపయోగించుకొని, ఇప్పుడు కరోనా తగ్గిందని విధుల్లోనుంచి తొలగించడం ఏం న్యాయమని ..? వారు ప్రశ్నించారు. ఇప్పుడు కూడ గాంధీలో ఇన్ పేషంట్ల వార్డులో పేషంట్ కేర్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఈవిషయం తెలిసి కూడ గాంధీ ఆసుపత్రి వైద్యాధికారులు గాని, అటు హెల్త్ మినిస్టర్ హరీష్ రావు కాని తమను తిరిగి డ్యూటీల్లోకి తీసుకోకపోవడం దారుణమన్నారు.

ఇప్పటికైన తమను వెంటనే గాంధీ ఆసుపత్రిలో పేషంట్ కేర్ సిబ్బందిగా విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని సిబ్బంది నందిని, తేజ, గణేశ్, రాజేందర్, పవన్ కుమార్, శివ, సాయి తదితరులు హెచ్చరించారు.

### మే 31న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం భూమి పూజ
# కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కరీంనగర్ జిల్లా ప్రజలకు బోయినపల్లి వినోద్ కుమార్ విజ్ఞప్తి

**కరీంనగర్ మే 19 (ప్రజామంటలు):** ఈనెల 31న కరీంనగర్ నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులకు



భూమి పూజ నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ప్రజలకు శ్రీ బోయినపల్లి విజ్ఞప్తి చేశారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కరుణ కటాక్షంతో కరీంనగర్ నగరంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర బీ.సీ. సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగే ఈ బృహత్ కార్యక్రమం జరుగనుందని, తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకవర్గ సభ్యులు జీ. భాస్కర్ రావు, డి. దామోదర రావు ( రాజ్య సభ సభ్యులు) టీ.టీ.డి. లో ప్రముఖ పాత్ర పోషించారని, కరీంనగర్ నగరంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి వారిద్దరి కృషి ఎంతో ఉందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ లో నిర్మించనున్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, శ్రీ వేంకటేశ్వర స్వామి కరుణ, కృపకు పాత్రులు కావాలని వినోద్ కుమార్ కోరారు. అందులో భాగంగా శుక్రవారం మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో తనతోపాటు టీటీడీ పాలకవర్గ సభ్యులు జీ. భాస్కర్ రావు తిరుమలలో ఈ.ఓ. ధర్మా రెడ్డితో సమావేశమై కరీంనగర్ లో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులు, శంకుస్థాపన కార్యక్రమాల గురించి చర్చించినట్లు వినోద్ కుమార్ తెలిపారు.



## యాదవులను కించపరిస్తే సహించేది లేదు
### గనవేని మల్లేష్ యాదవ్

**మల్లాపూర్ మే 19 (ప్రజామంటలు):** యాదవులను కించపరిస్తే సహించేది లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై యాదవ సమాజం పై అనుచిత వాక్యాలు చేసిన రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లాప్రధాన కార్యదర్శి గనవేని మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కుల వృత్తులను కించపరిచే విదంగా రేవంత్ రెడ్డి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి యాదవ సమాజానికి క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బజార్ మాధన్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మండల అధికార ప్రతినిధి అల్లె చంద్రయ్య యాదవ్, మల్లాపూర్ మండల నాయకులు, తోట్ల శ్రీనివాస్ యాదవ్, ముక్కెర రాజ శేఖర్ యాదవ్, తోట్ల భూమారెడ్డి యాదవ్, వేల్పుల రాజు యాదవ్, సంఘ రవి యాదవ్, వేల్పుల రవి యాదవ్, తాలుక రాకేష్ యాదవ్, దండికే రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలను రెగ్యులర్ చేసిన ముఖ్యమంత్రి
### కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మల్లాపూర్ మే 19 (ప్రజామంటలు):** వీఆర్ఏలను రెగ్యులర్ చేయడాన్ని క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. షేక్ రఫీ హైమద్ ఉపాధ్యక్షులు



తోగారి రాజేందర్, గౌరవ అధ్యక్షులు రమెల్ల రాజ కిషన్, కోశాధికారి ఉరుమడ్ల శ్రీనివాస్, కార్యదర్శి అరిగడ్డి నవీన్, చిట్యాల వినోద్, నితీష్, నరేష్, లావణ్య, పద్మ, బాజన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను
## పరామర్శించిన జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

**హుస్నాబాద్ మే 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన చాతవెని పెద్ద లచ్చయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్) అనంతరం వారి మృతికి



గల కారణాలు తెలుసుకొని వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో దైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోలవెని శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, కుమార్, మహేష్, వివేక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిరావుపేటలో ఐకేపీ సెంటర్‌ను
## సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్ మే 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వివిరావుపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించడం జరిగింది. రైతులతో మాట్లాడి తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి కష్టపడి పండించిన పంటను ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని



అమ్మడానికి తీసుకువస్తే కళ్ళల్లో కూడా అరిగోస పడుతున్న రైతుల ఇబ్బందులను చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేయడం జరిగింది.. కొనుగోళ్ళలో జాప్యం, తాలు తప్ప,అధిక తూకం, కటింగ్ ఇంకా ఎన్నో రకాలుగా కొర్రీలు లేకుండా రైతులను ఇబ్బందులు పెట్టకుండా కొనుగోళ్లు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల పక్షాన జువ్వాడి కృష్ణా రావు డిమాండ్ చేయడం జరిగింది. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఆలస్యం అవుతుందని తెలపడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి లారీలు తొందరగా పంపాలని కోరడం జరిగింది. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాసర్ల రమేష్, ఏక్సిడెంట్ లో మరణించిన కాంగ్రెస్ నాయకులు కలాలి నర్సయ్య, బదానపల్లి గంగారాజం కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు పరామర్శించి మనో దైర్యం ఇవ్వడం జరిగింది.

## విద్యుత్ అంతరాయం

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):** శనివారం ఉదయం 7.00 గంటల నుండి 10:30 గంటల వరకు 11 కెవి లైన్ దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు (పిఎమ్ఐ) స్పెషల్ మెయింటెనెన్స్ దృశ్య జగిత్యాల టౌన్ -1 సెక్షన్ పరధిలో కరీంనగర్ రోడ్, బాంబే షాపింగ్ మాల్ ఏరియా, భాగ్యనగర్, ఆర్టీసీ డిపో ఏరియా , ఆర్ఎన్టి నగర్ ఏరియా, దేవుని గోవింద్ పల్లి ఏరియా, వినాయక టెంపుల్ ఏరియా లలో సప్లై నిలిపి వేయబడును, కావున వినియోగదారులు సహకరించగలరు.







### అంగరంగ వైభవంగా మాతలచే సామూహిక కుంకుమార్చన
# శ్రీ సత్యనారాయణ వ్రతములు, చండీ పారాయణం

**వారణాసి మే 19 (ప్రజా మంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి 17వ వార్షికోత్సవ వేడుకలు (ఉత్తర్ ప్రదేశ్ )కాశీ పట్టణంలో ఈనెల 17 తేదీన ప్రారంభం కాగా 19 తేదీ శనివారం ఉదయం మాతలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో మార్వాడి సంఘ భవనంలోని వైదిక కార్యక్రమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది.

మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకము ,శ్రీగణపతి, మహాలక్ష్మి హోమము, సామూహిక శత చండీ పారాయణం నిర్వహించారు. మహన్యాస శత రుద్రాభిషేకం జరిగినంత సేపు భక్తులు స్వహస్తాలతో స్పటిక లింగానికి పంచామృతాలతో ఫల, రసాధులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాదులు మారేడు దళాలతో స్పటిక లింగాన్ని అలంకరించారు. ఇదిలా ఉండగా కొంతమంది సభ్యులు నైమిషారణ్యం వెళ్లి సత్యనారాయణ వ్రతాలు శ్రీనాథ్ జోషి, దామెర సత్యనారాయణ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

సాయంత్రంకాశీ మార్వాడీ సంఘ భవనంలో స్టాపిత దేవతల పూజలు, సాంస్కృతిక, భజన కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు. 21వ తేదీ వరకు శ్రీ గణపతి మహాలక్ష్మి, సుదర్శన ,రుద్ర సహిత శత చండీ యాగం తో ఐదు రోజులపాటు వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు కొనసాగును. శ్రీ గణపతి సుదర్శన ,మహాలక్ష్మి హోమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది . ఈ సందర్భంగా వేదికను సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేకంగా అలంకరించారు ఐదు రోజుల వార్షికోత్సవ కార్యక్రమాల్లో సర్వ సభ్యులతో పాటు సమితి అధ్యక్షులు ధోర్భల కృష్ణమూర్తి శర్మ ,ప్రధాన కార్యదర్శి ఘణపురం రాంప్రసాద్ శర్మ, కోశాధికారి యలమంచి రామకృష్ణ శర్మ, కన్వీనర్ మహాదేవభట్ల లక్ష్మణ ప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు వడిగిచర్ల విష్ణుమూర్తి శర్మ, జోషి రమేష్, మహదేవభట్ల దిలీప్ కుమార్ శర్మ , చలివేంద్రి భవాని, సంయుక్త కార్యదర్శి జోషి సత్యనారాయణ రావు, రాజనాల వెంకటేశ్వర శర్మ, యలమంచి చంద్రశేఖర్ శర్మ ,కశోజ్జుల త్రివేణి, కార్యనిర్వాహక కార్యదర్శి సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ, వైదిక కార్యదర్శులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ,కూచి వంశీ కృష్ణశర్మ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మధునూరి మహాదేవశర్మ, వితల మురళీధర శర్మ, శ్రవణ్ కుమార్ ఆచార్యులు, గోళ్ళ గోవర్ధనశర్మ, నిమ్మ రాజు చంద్రశేఖర్ శర్మ, దోమడాల విశ్వనాథరావు, మామిడాల రాణి సంయుక్త, ముఖ్య సలహాదారులు నెమ్మాని విష్ణుమూర్తి శర్మ, డాక్టర్ తుమ్మూరి లక్ష్మణరావు, దామెర సత్యనారాయణ శర్మ, యలమంచి వితలేశ్వరశర్మ తదితరుల నేతృత్వంలో, సర్వ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com